# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :01 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 14-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## శివరాత్రికి వేయిస్తంభాల గుడి కల్యాణమండపం రెడీ

వరంగల్, ఫిబ్రవరి 13: హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల గుడి ఆవరణలో నిర్మిస్తున్న కల్యాణ మండపం పనులు దాదాపు కొలిక్కి వచ్చాయి. వచ్చే శివరాత్రి నాటికి మండపాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేదా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సమాచారం. 2005లో ప్రాచీన కల్యాణమండపాన్ని తొలగించి పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. నిధుల విడుదలలో జాప్యం, స్థపతితో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఏళ్ల తరబడి పనులు కొనసాగాయి. రెండేళ్ల కిందట కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండపాన్ని సందర్శించి తగినన్ని నిధుల విడుదలకు ఆదేశాలివ్వడంతో పనుల్లో వేగం పెరిగింది. వేయిస్తంభాల గుడికి, మండపానికి మధ్యనున్న భారీ రాతిగోడను తాజాగా కూల్చివేసి.. ఈ రెండింటినీ అనుసంధానించారు. కాకతీయుల కాలంలో శాండ్‌బాక్స్ పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కట్టడాన్ని మళ్లీ అదే రీతిలో పునర్నిర్మించారు. దీన్ని తిలకించే భాగ్యం పర్యాటకులకు త్వరలో కలగనుంది. ఇంతవరకు కల్యాణమండపానికి కేంద్ర పురావస్తు శాఖ రూ.17 కోట్ల వరకు వెచ్చించింది.

## పంజాబ్-హర్యానా బోర్డర్ లో యుద్ధ వాతావరణం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13: దేశ రాజధానిలో రైతులు మరోసారి కదం తొక్కారు. కేంద్రం గతంలో ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చాలని కోరతూ ఢిల్లీ చలోకి పిలుపునిచ్చారు. మొదట డిమాండ్ల పరిష్కారానికి రెండు దఫాలుగా చర్చలు జరిపారు. కానీ, చర్చలు విఫలం కావడంతో భారీస్థాయిలో ఆందోళన చేపట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల రైతులంతా.. ఢిల్లీకి ర్యాలీగా బయల్దేరగా.. పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు.ఉదయం 10 గంటలకు పంజాబ్ లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీకి బయల్దేరారు. రైతుల్ని అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళనను భగ్నం చేసేందుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో.. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో యుద్ధవాతావరణం కనిపిస్తోంది. రైతులను చెదరగొట్టేందుకు శంభు బోర్డర్ లో టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. ఢిల్లీ అంతటా 144 సెక్షన్ అమల్లో ఉంది. ఎర్రకోట వద్ద కూడా పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. ఢిల్లీకి చేరుకునే అన్ని మార్గాల్లోనూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా.. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని విరమించుకోవాలని కోరుతూ కేంద్రం రైతుసంఘాల నేతలతో చండీగఢ్ లో నిన్న చర్చలు జరిపింది. అర్ధరాత్రి వరకూ జరిగిన ఈ చర్చలు విఫలమయ్యాయి. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా.. రైతుల సంఘాల నేతలతో సమాలోచనలు జరిపారు. 2020-21లో రైతుల ఆందోళనలు చేసిన రైతులపై కేసుల ఉపసంహరణకు సెంట్రల్ టీం అంగీకరించింది. అప్పటి ఆందోళనల్లో మరణించిన రైతుల కుటుంబాలకు ఇంకా ఎవరికైనా పరిహారం దక్కకపోతే వారికీ పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. కానీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని రైతు నాయకులు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ విషయంలో రైతుల సంఘాల నేతలకు, కేంద్ర బృందానికి ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో.. చలో ఢిల్లీ యథాతథంగా కొనసాగుతుందని రైతు నాయకులు తేల్చి చెప్పారు. రైతుల ఆందోళనలు భగ్నం చేసేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించారు. దేశరాజధానిలో సోమవారం నుంచే 144 సెక్షన్ అమలులోకి వచ్చింది. నగరంలో ట్రాక్టర్లను అనుమతించేదే లేదని తేల్చి చెప్పారు. తుపాకులు, మండే స్వభావం ఉన్న పదార్థాలు, ఇటుకలు, రాళ్లు, పెట్రోల్ వంటి వాటిని ఎవరూ తీసుకుని రాకూడదని స్పష్టం చేశారు. ఇక.. లౌడ్ స్పీకర్ల వాడకంపైనా ఈ ఆంక్షలు విధించారు. ఇప్పటికే బారీ కేడ్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా ఎవరినీ ఢిల్లీలోకి అనుతించడం లేదు. ఢిల్లీ హర్యానా సరిహద్దులను మూసివేశారు.రహదారిపై ఇసుక సంచులు, ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలను అడ్డుగా పెట్టారు. హర్యానా పోలీసులు టియర్ గ్యాస్ మాక్ డ్రిల్‌ను కండక్ట్ చేశారు. డ్రోన్ల సాయంతో టియర్ గ్యాస్ ప్రయోగించారు. పలు ప్రాంతాల్లో డ్రోన్లతో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ వైపుగా వెళ్తున్న ఎక్కడిక్కడ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. కర్ణాటక నుంచి వెళ్తున్న 100 మంది రైతులను భోపాల్‌లో రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారని నిఘావర్గాలు అనుమానిస్తున్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి కనీసం 20 వేలమంది రైతులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆందోళనలు ఎలా చేపట్టాలనే దానిపై రైతుల సంఘాలు రిహార్సల్స్ కూడా నిర్వహించారు. పంజాబ్‌లో 30 సార్లు, హరియాణాలో 10 సార్లు రిహార్సల్స్ జరిగాయని నిఘా వర్గాలకు సమాచారం ఉంది. 2000 వేల ట్రాక్టర్లతో ఢిల్లీని చుట్టు ముట్టాలని రైతులు ప్లాన్ చేశారు. అయితే, ఆంక్షల సుడిగుండాన్ని దాటుకొని ఆందోళనలు కొనసాగిస్తారా? లేదా అని ఉత్కంఠ నెలకొంది.

## లక్షలాది కోట్లు మేసేసి ఇసుకతో కాళేశ్వరం నిర్మాణం...



హైదరాబాద్,లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ ను ఇసుకతో నిర్మించారంటూ బిఆర్ ఎస్ ప్రభుత్వం పై సిఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. నేటి ఉదయం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ, మొదట ఉన్న రూ.38,500 కోట్ల నుంచి రూ.1లక్ష 47 వేల కోట్లకు అంచనాలు పెంచారని తెలిపారు.అలాగే డ్యామ్ లో పిల్లర్లు పగుల్లు వచ్చి కుంగిపోతే.. దానిని బీఆర్ఎస్ నేతలు.. ఇసుక కదిలితే బ్యారేజ్ కూలింది అని చెబుతున్నారని ఫైర్ అయ్యారు. అలాగే కాళేశ్వరంను ఇసుకలో పేక మేడల్లగా కట్టారా అని కెసిర్ ను సీఎం సభలో నిలదీశారు.. పెంచిన సోమ్ము మీ జేబులలోకే వచ్చిందంటూ పేర్కొన్నారు.

పోలీస్ పహారా మధ్య కాళేశ్వరం నిర్మాణం

ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఎవరు చూడకుండా నిర్మాణం చేశారని మండి పడ్డారు రేవంత్ . ఇండియా పాకిస్తాన్ బార్డర్ లా ప్రాజెక్టు వద్ద పహారా పెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్ళను కొంత మంది అధికారులు మాయంచేసినట్లు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు . దీంతో మా ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టి పూర్తి నివేదిక ఇచ్చిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టులో ఏం జరిగిందో తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతీ శాసనసభ సభ్యుడిపై ఉందని పేర్కొన్నారు. . సభలో విజిలెన్స్ నివేదికపై చర్చ చేపట్టాల్సిన అవసరం ఉంది స్పష్టం చేశారు. అందుకే మనమంతా మేడిగడ్డ బ్యారేజీని విజిట్ చేద్దాం అని సీఎం రేవంత్ రెడ్డి సభలో ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చాడు.

కేసిఆర్ గారూ రండి..మీకూ హెలికాప్టర్ ఏర్పాటు చేస్తాం..

అలాగే కేసీఆర్‌కు నేను విజ్ఞప్తి చేస్తున్నా. మీరు, మీ శాసన సభ్యులు మేడిగడ్డకు రండి. మీకు హెలికాప్టర్ ఏర్పాటు చేస్తాం. మీరు ఆవిష్కరించిన అద్భుతాలను దగ్గరుండి వివరించండి. మీ అనుభవాలను అక్కడ అందరికీ వివరించండని అన్నారు. దీంతో పాటుగా వాస్తవాలు తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందా? లేదా? తప్పు జరిగిందా లేదా? జరిగితే కారణం ఎవరు?.. శిక్ష ఏమిటి..? రేపో ఎల్లుండో సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి గారు శ్వేతపత్రం విడుదల చేస్తారు..! అలాగే సభలో చర్చ పెట్టి కాళేశ్వరం కథేంటో సభలో తెలుద్దాం అని సీఎం అన్నారు. అనంతరం స్పీకర్ సభను ఈ నెల 14 కు వాయిదా వేశారు. అనంతరం సీఎం ఎమ్మెల్యేలతో కలిసి బస్సులలో కాన్వాయ్ తో మేడిగడ్డ పయనమయ్యారు.

## ప్రజలకు నిజాలు చెప్పాల్సిన అవసరం ఉంది



హైదరాబాద్: తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లుగా అడ్డుకున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి (కడియం శ్రీహరి) అన్నారు. అయితే నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ మాత్రం కేవలం రెండు నెలల్లోని కృష్ణ, గోదావరి నది జలాల బోర్డులకు నదుల నిర్వహణను అప్పజెప్పిందని. తెలంగాణ రైతాంగం భవిష్యత్తును అంధకారం చేస్తే ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా తమ పార్టీ గళమెత్తిందని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి 'చలో నల్లగొండ' బహిరంగ సభకు బయలుదేరే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. నదీ జలాల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు నల్లగొంతు జిల్లాలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం తోకముడిచిందని చెప్పారు. అసెంబ్లీలో అబద్ధాలను ప్రచారం చేసిందని. కృష్ణా నదికింద ఉన్న ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించడం మంచిది కాదని, దానివల్ల తెలంగాణ ఎడారిగా మారనుంది. కరెంటుకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తోంది. కేసీఆర్ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్‌కు కనిపించడం అభివృద్ధి. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం తమపై చర్చ. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తెలంగాణ ప్రజలకు నది జలాల పైన, కేంద్రానికి అప్పజెప్పితే వచ్చే నష్ట సభలో వాటిని వివరిస్తారని. తెలంగాణ నదీ జలాలపై కేంద్రం పెత్తనాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభమైన జల ఉద్యమం మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో మరింత ఉధృతం చేస్తామన్నారు.

## సరూర్‌నగర్ చెరువును పరిశీలించిన కమిషనర్ రోనాల్డ్ రోస



కర్మన్ ఘాట్, ఫిబ్రవరి 13:సరూర్‌నగర్ చెరువు ను ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలో ఉండే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి పలు సమస్యలతో పాటు సరూర్ నగర్ చెరువును బ్యూటిఫికేషన్ చేసేందుకు చెరువును పరిశీలించాలని కోరగా జిహెచ్ఎంసి కమిషనర్ వివిధ శాఖల అధికారులు మంగళవారం ఉదయం సరూర్నగర్ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి సరూర్‌నగర్ చెరువు రెండు జోన్ల పరిధిలో ఉండకుండా ఎల్బీనగర్ పరిధిలో ఉండే విధంగా అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు.దీంతోపాటు గ్రీన్ పార్క్ కాలనీ చెరువు పరిధిలో లేని సర్వే నెంబర్లకు రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. తపో వన్ కాలనీలో మ్యానుఫ్యాక్చర్ జోన్ నుండి తొలగిస్తున్నట్లు కోర్టు ఉత్తర్వులు ఉన్నందున వాటిని పరిశీలించి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. సరూర్నగర్ చెరువు లో పూర్తిగా షిల్టు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు. 30 శాతం ఉన్న గుర్రపు డెక్క పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎల్బీనగర్ నియోజకవర్గం తో పాటు సరూర్ నగర్ చెరువు సమస్యలను తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. సమస్యలన్నిటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. సరూర్నగర్ చెరువులో దుర్వాసనతో పాటు పేరుకుపోయిన షెల్టును తొలగించనున్నట్లు తెలిపారు.చార్మినార్ జోన్ పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోగల సింగరేణి ఆఫీసర్స్ కాలనీ వాసుల ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీ కి చెందిన కె ఆర్ సి రెడ్డి సర్వేశ్వరరావు కమిషనర్ కు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఎల్బీనగర్ జోన్ పరిధిలోనికి పూర్తిగా చెరువును అప్పగించనున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆయన వివరిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వారు తెలిపారు. చెరువు చుట్టూ బండు నిర్మాణ పనులు అర్థాం తరంగా నిలిచిపోయాయని అట్టి పనులను పూర్తి చేయాలని చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ అశోక్ రెడ్డి,కోటేశ్వరరావు,ఇరిగేషన్ అధికారి పవన్, డిప్యూటీ కమిషనర్లు దశరథ్, అరుణకుమారి సిటీ ప్లానర్ ప్రసాద్ జిహెచ్ఎంసి ఏ. ఈ విజయ్ కుమార్, శానిటేషన్ డి ఈ వెంకటేశ్వర్లు ఎంటమాలజీ ఎస్ ఇ రజిని, మనమ్మ, గ్రీన్ పార్క్ కాలనీ అధ్యక్షులు జగన్ రెడ్డి,టెంపుల్ వైస్ చైర్మన్ బాలిరెడ్డి,శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షులు శివ గౌడ్,తపోవన్ కాలనీ మధు, ప్రసాద్ త్రిమూర్తి కాలనీ సురేష్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్త, జూపల్లి ప్రవీణ్,ప్రవీణ్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రోహిత్,నరేందర్ నరేష్,కరుణ్ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నాం : కేంద్రమంత్రి అర్జున్ ముండా



న్యూఢిల్లీ, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వేలాది మంది రైతులు ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారు. కేంద్రమంత్రులతో అర్ధరాత్రి జరిగిన సమావేశం అసంపూర్తిగా మారడంతో పంజాబ్ నుంచి పెద్ద సంఖ్యలో రైతుల టెంట్లు, వంట సామగ్రి, ఇతర వస్తువులతో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ ముండా స్పందించారు. ఈ విషయంలో సంప్రదింపులు అవసరమని, రాష్ట్రాలతో మాట్లాడాలన్నారు. చర్చలకు, పరిష్కారాలను పొందడానికి ఓ వేదిక అవసరమన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలను ఇబ్బందులకు గురిచేయడాన్ని, రైతు సంఘాలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.వాతావరణాన్ని చేడగొట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వానికి సమాచారం అందిందని.. దాన్ని నివారించాలని రైతులకు చెప్పాలనుకుంటున్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని.. కొన్ని విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. తాము కొన్ని సమస్యలకు పరిష్కారాలను వెతుకుతున్నామన్నారు. అయితే, ఇంతకుముందు వ్యవసాయ చట్టాలను తీసుకురావడం గురించి ఆందోళన చేపట్టారు. ఆ తర్వాత కేంద్రం చట్టాలను వెనక్కి తీసుకోవడంతో పాటు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చింది. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం వరకు సమస్యల పరిష్కారానికి ముందుకురా మరోసారి సంయుక్త కిసాన్ మోర్చా మరోసారి ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చింది.రైతుల కనీస మద్దతు ధర చట్టంతోపాటు స్వామినాథన్ కమీషన్ అమలు, రైతు, వ్యవసాయ కూలీలకు పెన్షన్, రుణమాఫీ, పోలీసులు నమోదు చేసిన కేసులు ఉపసంహరణ, లఖింపూర్ ఖేరి ఘటనలో బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఎస్‌కేఎం డిమాండ్ చేస్తోంది. వ్యవసాయ శాఖ అర్జున్ ముండా, పంపిణీ మంత్రి శాఖ మంత్రి గోయల్ సోమవారం రైతుల ప్రతినిధులతో భేటీ అయ్యారు. రైతులపై డిమాండ్ జరిగిన ఈ సమావేశం అసంపూర్తిగానే ముగిసింది. మరో వైపు సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు అంబాలా-శంభు, ఖనౌరీ-జింద్, దబ్వాలి సరిహద్దుల నుంచి ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు.

## గృహజ్యోతి అర్హుల లెక్క తేలుస్తున్న అధికారులు



హైదరాబాద్, ఫిబ్రవరి 13: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'గృహజ్యోతి పథకం' అమలుకు చర్యలు వేగవంతం చేసింది. గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా కచ్చితమైన అర్హుల లెక్కతేల్చే పనిలో పడ్డారు. ఉదాహరణకు వికారాబాద్ జిల్లానే తీసుకుంటే.. దీని పరిధిలో పరిగి, కొడంగల్, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలున్నాయి. నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడుతున్న నివాసాలు 1.9 లక్షలు ఉన్నట్లు అధికారుల అంచనా. ఆ మేరకు ప్రభుత్వానికి జాబితా పంపించారు. మొత్తం విద్యుత్తు సర్వీసు లెక్కలతో పాటు 200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే గృహాల లెక్కలు సైతం తీశారు. మరింత లోతుగా పరిశీలించి వివరాలు సేకరించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. అర్హులందరికీ ఉచిత విద్యుత్తు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో లైన్‌మెన్లు, ఏజెన్సీ బిల్లింగ్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి బిల్లింగ్, ఐఆర్ మిషన్లతో ఇంటింటికీ వెళ్లి, విద్యుత్తు మీటర్ ఎవరి పేరిట ఉందో తెలుసుకొని వివరాలను ఐఆర్ మిషన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.ఆధార్ కార్డు పాత రేషన్ కార్డు వివరాలు నమోదు చేస్తున్నారు. రేషన్ కార్డు లేకపోతే ఆ కాలమ్‌ను వదిలేస్తున్నారు. అద్దె ఇళ్లలో ఉన్న వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఈ నెల 15లోగా అందరి వివరాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జనవరి తా లూకా ఇళ్ల విద్యుత్తు బిల్లుల వసూళ్లకు వెళ్తున్న సిబ్బంది పనిలో పనిగా వివరాలు సేకరిస్తున్నారు. రు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేసింది. వీటితో పాటు ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల్లో సైతం 200 యూనిట్ల విద్యుత్తు వినియోగానికి సంబంధించిన అంశం పొందుపర్చి వివరాలు సేకరించడంతో ఈ పథకాన్ని సైతం త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని వినియోగదారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇంకా ఖరారు కాలేదు.వాటి జారీ అనంతరమే ఉచిత విద్యుత్తు ఎవరికి వర్తిస్తుం దనేది తేలుతుంది. అప్పటి వరకు వేచి చూడాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు.

### తెలంగాణలో నలుగురు ఐఏఎస్, 12 మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 13: రాష్ట్రంలో నలుగురు ఐఏఎస్, 12 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ అదనపు కలెక్టర్ చిత్రమిశ్రాను ఐటీడీఏ ఏటునాగారం ప్రాజెక్టు అధికారిగా బదిలీ చేశారు. ఐటీడీఏ ఏటునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్‌ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తాను ఉట్నూరు ప్రాజెక్టు అధికారిగా బదిలీ చేశారు. ఉట్నూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చేతన్ బాజ్‌పాయ్‌ను తదుపరి పోస్టింగ్‌కు సాధారణ పరిపాలన శాఖను రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఇక, రాచకొండ పోలీస్ కమిషనరేట్ సీపీగా మల్టీజోన్-2 ఐజీగా ఉన్న డా.తరుణ్‌జోషి నియమితులయ్యారు.రాచకొండ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సుదీర్‌బాబును మల్టీజోన్ -2 ఐజీగా నియమించారు.

## సంపాదకీయం

బుధవారం 14-02-2024

# విభజన సమస్యలకు చెల్లుచీటి !

ఎన్నికలకు మరెంతో సమయం లేదు. గత పదేళ్లుగా విభజన హామీలు గాలికి పోయాయి. ఎవరూ కూడా పట్టించుకోవడం లేదు. కనీసం అభివృద్ధి పనులను ప్రారంభించినా పరిస్థితి వేరుగా ఉండేది. తెలంగాణతో పోలిస్తే ఏపి ఓ రకంగా బాగా నష్టపోయింది. అక్కడ పదేళ్లుగా ఇద్దరు ముఖ్యమంత్రులు మారినా ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నచందంగా మారింది. కేంద్రాన్ని నిలదీసే స్థితిలో వైఎస్ జగన్ లేరు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన షర్మిల విభజన హామీలపై గట్టిగానే నిలదీస్తున్నారు. ఏపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాలకు కేంద్రం నిర్మాణాత్మక సహకారం అందించలేక పోయింది. ఏపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి బిజెపి వద్ద ఏమీ లేదు. ఆత్మనిర్భర్‌భారత్ పేరుతో మోడీ పదేపదే మాటలు వల్లిస్తున్నా ప్రయోజనం శూన్యం అని తేలింది. కనీసం ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికే కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన ప్రయత్నం చేయడంలేదు. కెఆర్‌ఎంబికి ప్రాజెక్టులను అప్పగించుకునే ప్రయత్నం చేస్తోంది. నీటి వాటాలను సమంగా పంచితే వివాదాలు రావు. ఈ విషయంలో కూడా కేంద్రం పెద్దన్న పాత్ర పోషించడం లేదు. అలాగే విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు ఉమ్మడిగా పోరాడాల్సిన అవసరం ఉంది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. ఎన్నికల ముందు అయినా విభజన సమస్యలపై ఇరు రాష్ట్రాల నేతలు పోరాడాలి. ఏపిలో మాత్రం నేతలు నిలదీయలేక పోతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కేంద్రంతో సయోధ్యతో ఉన్నా కూడా లాభం చేకూరడంలేదు. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించడంలేదు. అక్కడ వైసిపిని, ఇక్కడ కాంగ్రెస్‌ను విమర్శించడంలో స్థానిక బిజెపి నేతలు బిజీగా ఉన్నారు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. మొత్తంగా విభజన వల్ల తెలంగాణ కొంత పురోగమిస్తున్నా ఏపిలో మాత్రం అలాంటి ఛాయలు కానరావడం లేదు. నాయకత్వ లోపం కూడా కారణంగా భావించాలి. దీనికి తోడు ఏపిలో ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేస్తే.. అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరించిందో అర్థం కావడం లేదు. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి, తెలుగుదేశం పార్టీలు పెద్దగా పోరాడడంలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కేంద్రం విధానాలపై రాజీపడకుండా ఏపి నేతలు పోరాడలేక పోతున్నారు. ఈ రెండు పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాల కారణంగా కేంద్రం లాభపడుతోంది. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు కూడా దీనికి ఒక కారణం. ఇకపోతే అధికారంలోకి రాకముందు జగన్ ఇచ్చిన అనేకానేక సమస్యలు ఆచరణకు నోచుకోలేదు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేయడానికి, మూసేయడానికి వెనకాడలేదు. ఇప్పుడు జగన్ మోహన్‌రెడ్డి కూడా అదే పని చేస్తున్నారు. కృష్ణపట్నం జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేసింది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను రెండు పార్టీలు దెబ్బతీశాయి. అందువల్ల మౌలికమైన ఆర్థిక విధానాలలో ఇద్దరికీ తేడా లేదు. తెలుగు ప్రజల భావోద్రేకాలకు అనుగుణంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను మాటవరసకు వ్యతిరేకిస్తున్నప్పటికీ గట్టిగా నిలబడి తెగువతో పోరాటానికి ముందుకు రావటం లేదు. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకుంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సంక్షేమ పథకాలను పోటీలు పడి ప్రకటిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాటగా వీరి తీరున్నది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తికావస్తున్నా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించకపోగా పొగపెట్టారు. ప్రస్తుత సందర్భంలో నరేంద్రమోదీ ఇకముందు ఏదో చేస్తారనో ఆశలు పెట్టుకుంటే అంతే సంగతులు. మళ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న అంచనాలు ఉన్నాయి. మోడీని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాల భవిష్యత్ అగమ్య గోచరంగా మారింది. అప్పటికీ ఇప్పటికీ ఆయన ధోరణి మారలేదు. కేంద్రమంత్రులు ఎందరు ఉన్నా వారంతా డమ్మీలే. అంతేగాకుండా అంతా నమో అంటూ స్మరించే స్థాయికి దిగజారి పోయారు. తనకుతానే ఒక ప్రత్యేక అభిమాన భక్తగణాన్ని దేశ విదేశాల్లో రూపొందించుకోవడం లోనూ మోడీ విజయం సాధించారు. అందుకే మోదీని తీవ్రంగా విమర్శించే వారిని మించి ఆయనను గుడ్డిగా సమర్థించేవారు ఎక్కువగా ఉన్నారు. భారతీయ జనతా పార్టీకి బలం తానే అన్న రీతిలో ఇప్పుడు పార్టీ పరిస్థితి తయారయ్యింది. మోదీ, ఆయన విధానాల పట్ల వ్యతిరేకత పెరుగుతున్నా దానిని ఆయన లెక్క చేయడం లేదు. ఆర్థిక విధానాలు సవ్యంగా ఉన్నాయని, ధరలు అదుపులో ఉన్నాయని, నిరుద్యోగ నియంత్రణలో ఉన్నదని చెప్పేందుకు విపరీతమైన ప్రచారాలు వివిధ రూపాల్లో సాగుతున్నాయి. మోదీ నిరంకుశ, ఏకపక్ష విధానాల వల్ల దేశ సమస్యలే కాదు..ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా సమీప దూరంలో పరిష్కారం అవుతాయనడానికి లేదు. ప్రధానమంత్రి సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నారనడానికి లేదు. రాష్ట్రాలను గౌరవిస్తున్నానని చెప్పుకోవడం మినహా వారిని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగిస్తూనే ఉంటారు. మోదీ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర ఏజెన్సీలను అప్పుడప్పుడు ప్రయోగిస్తూనే ఉంటారు. ఇకముందు కూడా ఇలాగే ఉంటారు. అలాగే ఉభయ రాష్ట్రాల సమస్యలను కూడా పట్టించుకుంటారన్న నమ్మకం కూడా లేకుండా పోయింది.

# కృష్ణార్పణం.. మార్పుతో పరిపూర్ణం

న్యూఢిల్లీ,జరగాలని బలంగా కోరుకుంటే అది జరిగి తీరుతుందంటారు! 'తెలంగాణకు ప్రాణాధారమైన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు ధారదత్తం చేయాలి' అని కాంగ్రెస్ పార్టీ ఏడు దశాబ్దాల కిందటనే బాగా బలంగా కోరుకుంది కాబోలు. సమయం ఎక్కువ తీసుకున్నా ఆ పార్టీ విజయవంతంగా ఆ ప్రక్రియను పూర్తి చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో వరకు కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల గండి కొట్టింది. ఆరు దశాబ్దాల సమైక్య రాష్ట్రంలో ట్రిబ్యునళ్ల వద్ద పాలకుల తీరు... తెలంగాణపై నీటి వివక్షలను చూస్తే అన్యాయం కండ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. స్వరాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణకు న్యాయపరమైన వాటా దక్కి ఒడ్డున పడుతుందనే ఆశలు చిగురించాయి.కృష్ణా నీరు ఎ కేంద్రం పుణ్యాన ఇప్పటికీ అది అందని ద్రాక్షగానే మిగిలింది. ఈలోగా 'మార్పు' అంటూ కొలువుదీరిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సంకల్పాన్ని పరిపూర్ణం చేసింది. తెలంగాణను 'హస్త'గతం చేసుకున్న రెండు నెలల్లోపే కృష్ణార్పణం అంటూ కృష్ణా ప్రాజెక్టులకు నీళ్లొదిలింది. నాగార్జునసాగర్‌ను పూర్తిగా కేంద్రానికి అప్పగించడంతో 'భౌగోళికంగా' తెలంగాణ గట్టున ఉన్నా... జలాలను తరలించుకుపోవడంలో ఆంధ్రప్రదేశ్ గట్టెక్కినట్లైంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు లేనప్పుడు కూడా గొలుసుకట్టు చెరువులతో కళకళలాడిన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు అటు చెరువులు నిండే పరిస్థితిలేక... ఇటు నదీజలాలు రాక... రెంటికి చెడిన రేవడిలా తయారవుతున్నప్పుడు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఏదైనా ఒక వాదన చేయాలంటే అందుకు బలమైన ప్రాతిపదిక ఉండాలి. కృష్ణాజలాల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఆది నుంచి అన్యాయం చేసిందనేందుకు గట్టి పునాదులే ఉన్నాయి. 'కృష్ణా ప్రాజెక్టులను ఎవరు అప్పగించారు? ఎవరో రాసిన మినిట్స్ చూసి మాట్లాడితే ఎట్లా?' అని రెండు రోజుల కింద అసెంబ్లీ వేదికగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సెలవిచ్చారు. మంత్రి హోదాలో ఇలా మాట్లాడటం విడ్డూరంగానే ఉంది. ఎందుకంటే, మినిట్స్ జారీ చేసింది.. ఏపీ ప్రభుత్వమో, ప్రైవేటు సంస్థనో కాదు! సాక్షాత్తూ కేంద్ర జలశక్తి శాఖ నుంచి అధికారికంగా విడుదలైన మినిట్స్ అవి. దాన్ని 'మేం ఖాతరు చేయము' అంటే కుదురుతుందా? నిన్నటి వరకు నాగార్జునసాగర్ పూర్తిగా తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో ఇలా మొండికేసినా కేంద్రం, ఏపీ ఏమీ చేయలేకపోయింది. కానీ, ఇప్పుడు వాళ్లకు ఆ అవసరం లేదు. ఒక కాగితాన్ని తెలంగాణ ముఖాన కొట్టి, చేయాల్సిన కార్యాన్ని నిశ్చితంగా చక్కబెడతారు. అటు సాగర్, ఇటు శ్రీశైలం రెండు ప్రాజెక్టులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇప్పుడు కేంద్రం చేతుల్లోనే ఉన్నాయి.ప్రతి నీటి బొట్టుకు కేంద్రం ముందు మోకరిల్లడం, కృష్ణా నదినే ఏపీ మళ్లిస్తుంటే లేఖల మీద లేఖలు రాస్తూ గగ్గోలు పెట్టడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. జల దోపిడీని అడ్డుకోవడం దేవుడెరుగు.. నియంత్రించేంత పట్టుగానీ, ఇతరుల జుట్టు గానీ మన చేతుల్లో లేకుండా పోయింది. పొరపాటో, తెలంగాణ గ్రహపాటో తెలియదు గానీ, తెలంగాణను నిలువునా ముంచే కొన్ని కీలకమైన 'మార్పు'లు కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుంటాయి.. చరిత్రలో పదిలంగా నిలిచిపోతుంటాయి.కాంగ్రెస్-తెలంగాణ కెమిస్ట్రీ అలాంటిదేమో మరి!

### తెలంగాణ ప్రయోజనాలకు మొదటి విఘాతం...

మధ్య తరగతి కుటుంబానికి చెందిన పిలగాడు, కాస్త ఆర్థికంగా బలంగా ఉన్న కుటుంబంలోని పిల్లోడితో తిరుగుతుంటే... 'ఎందుకురా! ఆ పిలగానెమ్మటి తిరుగుతవ్. వాళ్ల నాయన బాగా సంపాదించిండు. వాళ్లెట్ల తిరిగినా నడుస్తది! కానీ, మనకు నడవదు'.. అని తల్లిదండ్రులు మందలించడం గ్రామీణ వాతావరణంలో మనందరం వినే ఉంటాం. కృష్ణాజలాల కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్-తెలంగాణ బంధం కూడా ఇలాంటిదే. స్వతంత్రంగా హైదరాబాద్ స్టేట్‌లో ఉండే తెలంగాణ ప్రాంతం ఎప్పుడైతే ఆంధ్రప్రదేశ్‌తో కలిసిందో%/% అప్పటి నుంచి కడుపు కాలినోడిది పోరాటం! కడుపు నిండినోడికి చెలగాటం అన్నట్టుగా తయారైంది. మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి ఏపీల మధ్య బచావత్ ట్రిబ్యునల్ కృష్ణాజలాల పంపిణీ జరుగుతున్నప్పుడు ఒక దశలో స్కీం-ఏ, స్కీం-బీ అనే విధానాలను ముందుంచింది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం స్కీం-ఏ అంటే.. ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్‌లైన కర్ణాటక, మహారాష్ట్ర తమకు కేటాయించిన నికర జలాలను వాడుకున్న తర్వాత మిగిలిన జలాలను వాడుకోవాలి. నీళ్లు ఎక్కువ వచ్చినా, తక్కువ వచ్చినా ఏపీ భరించాలే గానీ పేచీ పెడితే కుదరదు. ఆ రెండు స్థానాలకు కేటాయించిన నికర జలాల కంటే అదనంగా ఎంత భారీ మొత్తం వచ్చినా ఉమ్మడి ఏపీ వాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. కాకపోతే హక్కు అనేది ఉండదు. స్కీం-బీ అంటే... కృష్ణా నదిలో ఏ సంవత్సరంలోనైనా నీళ్లు ఎక్కువైనా, లోటులో ఉన్నా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి రాష్ట్రం) పంచుకోవాలి. అంటే వర్షాభావ పరిస్థితుల్లోనూ మూడు నమూనాలు ఆ లోటును సమానంగా పంపిణీ చేసుకోవాలి. కానీ, ఆంధ్రప్రదేశ్ మాత్రం స్కీం-ఏ వైపు మాత్రమే మొగ్గు చూపింది. అంటే మహారాష్ట్ర వాడుకగా దిగువకు వచ్చే వరదను కర్ణాటక ఆల్మట్టిలో బంధిస్తుంది. 129.72 టీఎంసీల సామర్థ్యమున్న ఆ ప్రాజెక్టు నిండిన తర్వాత 37.69 టీపీలతో దిగువన ఉన్న నారాయణపూర్ నిండితే గానీ జూరాల వైపు వరద రాదు. బచావత్ సమయంలోనే కాదు... బ్రిజేష్ ట్రిబ్యునల్ సమయంలోనూ ఉమ్మడి ఏపీ పాలకులు ఇదే రీతిన వ్యవహరించారు.ఆల్మట్టి ఎత్తును 519.40 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచుకోవచ్చనే అంశంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు జరుగుతున్న సమయంలో కర్ణాటక ప్రభుత్వం 2009లో అప్పటి ఉమ్మడి ప్రభుత్వానికి ఒక లేఖ రాసింది. ఆల్మట్టి ఎత్తును 524.256 మీటర్లకు పెంచుకునేందుకు సహకరిస్తే%/% 50 టీసీల నీటిని నిల్వ చేసి దిగువకు వదులుతామని ఆఫర్ ఇచ్చింది. వాస్తవంగా అంగీకరించి ఉంటే వర్షాభావం నెలకొన్నప్పుడు కచ్చితంగా కర్ణాటక కిందకు 50 టీఎంసీలను కిందకు వదిలేది. ఈ మేరకు రెండు డిస్ట్రిబ్యూషన్‌లు బయట మాట్లాడుకో బ్రిజేష్ కుమార్ బ్యునల్ వెసులుబాటు కూడా ఇచ్చిందని మినిట్స్‌లోనే నమోదైంది. కానీ, కర్ణాటక వదిలే 50 టీఎంసీల జలాలు.. దిగువన జూరాలకే ఎక్కువగా పరిమితం అవుతాయి. ముఖ్యంగా కృష్ణా డెల్టా దాకా వచ్చే పరిస్థితి ఉండదని అప్పటి పాలకులు దాన్ని తిరస్కరించారు.మరి.. గట్టిగా వాదనలు వినిపించి ఎత్తు పెంపునైనా అడ్డుకున్నారంటే అదీ లేదు. దీనితో బ్రిజేష్ ట్రిబ్యునల్ కర్ణాటకకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ప్రస్తుతం బ్రిజేష్ ట్రిబ్యునల్ అమలులో లేనందున ఆల్మట్టిలో 129.72 టీసీల నిల్వకే కర్ణాటక పరిమితమైంది. ఒక్కసారి బ్రిజేష్ ట్రిబ్యునల్ అమల్లోకి వస్తే ఇంతకంటే అదనంగా వంద టీకాలు అంటే 229 టీసీల వరకు నిల్వ చేసుకుంటుంది. చాలా సంవత్సరాల పాటు శ్రీశైలం వరకు అరకొరగా వస్తున్న కృష్ణా జలాలు.. అదే జరిగితే చుక్క కూడా దిగువకు రావు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు తెలంగాణ ప్రయోజనాలకు ఎలా గండికొట్టారో దీని ద్వారా అర్థమవుతోంది.

### విఘాతం కలిగించిన వైఎస్...

కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఎంతసేపూ సీమాంధ్ర కోణంలోనే సాగునీటి రంగాన్ని చూడటంతో తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలుగుతూ వచ్చింది. ఈ అంచనా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తెలంగాణ హక్కులపై రెండో అతిపెద్ద దెబ్బ పడింది. గతంలోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తెలుగుగంగ పేరుతో శ్రీశైలం నుంచి రాయలసీమకు కృష్ణాజలాల మళ్లింపును చేపడితే.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దానిని 11 వేల క్యూసెక్కుల నుంచి 44 వేల క్యూసెక్కుల డిశ్చార్జికి



పెంచారు. ఈ పెన్నా బేసిన్‌లో ఏకంగా 350 టీసీల నీటి నిల్వ ఉండేలా జలాశయాలు నిర్మించారు. అదే సమయంలో తెలంగాణకు పట్టుమని పది టీకాల నీటి నిల్వలేని కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను ఇచ్చారు. అయితే జలయజ్ఞంలో ఈ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్న సమయంలో ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశాయి. దీంతో ట్రిబ్యునల్ స్పందించి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపివేయాలని వెంటనే ఆదేశాలు జారీ చేసింది. ఆ సమయంలోనే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన చర్య తెలంగాణకు శరాఘాతంగా మారింది. జలయజ్ఞం కింద కృష్ణాపై చేపడుతున్న ప్రాజెక్టులకు నికర జలాలు అడగబోమని ట్రిబ్యునల్‌కు ఒప్పంద పత్రాన్ని ఇచ్చారు. అంటే ఆయా ప్రాజెక్టులు నికరజలాల హక్కులను కోల్పోయాయన్నమాట. ఎన్నికల సమయంలో ఉచిత కరెంట్ అంశం వచ్చినప్పుడు.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన ఉచిత కరెంటును కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకొని గొప్పగా ప్రచారం చేసుకున్న రేవంత్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు కృష్ణాలో తెలంగాణకు తీరని అన్యాయం చేసిన వైఎస్ పాపాన్ని అదే కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకోవాలి. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 4న నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వైఎస్ తెలంగాణకు ద్రోహం చేశారు%/% దానికి మంత్రివర్గంలో ఉన్న టీఆర్‌ఎస్ నేతలు వత్తాసు పలికారంటూ బుకాయించే ప్రయత్నం చేశారు.నిజం నిప్పులాంటిది. ఎవరి చిత్తశుద్ధి ఎలాంటిదో తెలంగాణ ప్రజలకు తెలుసు. పోతిరెడ్డిపాడు విస్తరణ సమయంలో టీఆర్‌ఎస్ ఎంత పోరాడింది.. కాంగ్రెస్‌కు సొంత పార్టీపైనే యుద్ధం ప్రకటించిన పీజేఆర్‌కు అప్పుడు, ఇప్పుడు ఎంత మద్దతుగా నిలిచిందో తెలంగాణ సమాజమే సాక్ష్యం. అంతేకాదు, వైఎస్ బతికి ఉన్నంతకాలం మంత్రి పదవులను కాపాడుకునేందుకు వెంపర్లాడింది ఎవరు? తెలంగాణ నీళ్లను తరలించుకుపోయి కట్టుకున్న ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో హారతులు పట్టింది ఎవరు? అప్పుడు వాళ్లు ఏ పార్టీలో ఉన్నారు? అనే కఠోర వాస్తవాల్ని సందర్భానుసారం వెసులుబాటు మేరకు సీఎం రేవంత్ మరిచిపోయినట్టు నటించినా... ప్రజలు గుర్తుంచుకుంటారని మాత్రం మరిచిపోవద్దు.

### మేడిగడ్డకు మళ్లిస్తే చెరిగిపోయే పాపమా ఇది?

బచావత్, బ్రిజేష్ ట్రిబ్యునళ్ల ముందు వాదనలు జరుగుతున్న సమయంలో ఏ ఒక్క క్షణం... ఏ ఒక్క కాగితాన్ని తెలంగాణకు అనుకూలంగా ఇవ్వని కాంగ్రెస్ ముఖ్యమంత్రులు... చివరకు అంతర్గత పంపిణీలోనూ వివక్షనే చూపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రెస్‌మీట్‌లో 'తెలంగాణలో కృష్ణా పరివాహక ప్రాంతం 68 శాతం ఉంటే 299 టీఎంసీలా?' అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉమ్మడి రాష్ట్రంలో ఇంత అన్యాయం జరుగుతున్నప్పుడు అధికారాన్ని పంచుకొని అనుభవించి, నీటిపారుదల శాఖ మంత్రి హోదాలో పక్కనే కూర్చున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వైపు తిరిగి ఈ ప్రశ్న సంధిస్తే బాగుండేది. ఏపీ-తెలంగాణ మధ్య తాత్కాలిక పంపిణీ (షేరింగ్) ఒప్పందం జరిగితే.. దానిని సీఎం హోదాలో కేటాయించడం (అలాట్‌మెంట్)గా అభివర్ణించడమంటే రేవంత్‌రెడ్డి తెలంగాణకు న్యాయం చేయాలనుకుంటున్నారా? లేదా ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణకు 299 టీఎంసీలు షేరింగ్ కాదు, కేటాయింపులేనని ప్రపంచానికి చాటిచెప్పి అన్యాయం చేయాలనుకుంటున్నారా? ఆయనకే తెలియాలి.ఎందుకంటే, ముఖ్యమంత్రి హోదాలో ఆయన చేసిన వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ రేపొద్దున బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు ఒక డాక్యుమెంట్‌గా ఉంచే ప్రమాదమూ లేకపోలేదు. అసలు విషయానికొస్తే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రస్థానంలో కృష్ణాజలాల పంపిణీలో రెండు పర్యాయాలు భారీ ఎత్తున తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించిన కాంగ్రెస్ పార్టీ, తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో కృష్ణా ప్రాజెక్టుల కేంద్రానికి ధారదత్తం చేసి మూడో అతిపెద్ద విఘాతం చేసింది. ప్రాజెక్టులను అప్పగించలేదని మంత్రులు పదేపదే చెప్తున్నా... కృష్ణా ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో పోరాడేందుకు కలిసి రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజుల కింద అసెంబ్లీ వేదికగా కౌరవులు పాండవుల కథ వినిపించారంటేనే పరిస్థితి చేజారిపోయినట్టు అర్థమవుతోంది. అందుకే బీఆర్‌ఎస్ నల్లగొండలో పోరు శంఖారావాన్ని పూరించేందుకు సిద్ధమవడంతో కొంతమేరకైనా పక్కదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా మేడిగడ్డ వైపు దృష్టిని మరల్చేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు.ఇక్కడ పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పెద్దలు గుర్తించాలి. అదేమిటంటే, తొమ్మిదిన్నరేండ్ల పాటు ఏపీకి సాగు, తాగునీళ్లు వదలాలన్నా తాళం చెవి తెలంగాణ చేతిలోనే ఉన్నది. ఏపీ ఎన్ని లేఖలు రాసినా, కృష్ణా బోర్డు ఎంత ఒత్తిడి చేసినా.. కేసీఆర్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే తప్ప సాగర్ కుడి కాల్వకు కూడా నీటి విడుదల జరగకపోయేది. ఇది కండ్ల ముందున్న చరిత్ర.ఇప్పుడు రేవంత్ ప్రభుత్వంలో సాగర్ ఎడమ కాల్వ ద్వారా నల్లగొండకు గుక్కెడు నీళ్లు కావాలన్నా.. ఏపీ అభ్యంతరం పెట్టకుండా, కృష్ణా బోర్డు అనుమతి ఇస్తే తప్ప గేట్లు తెరుచుకోవాలి. కండ్ల ముందున్న వాస్తవమిది. మరి కేసీఆర్ ప్రభుత్వమే కృష్ణా ప్రాజెక్టులను ధారాదత్తం చేసిందంటూ సీఎం రేవంత్‌రెడ్డి పదేపదే ఆరోపణలు చేసినా ఈ నిజాల ముందు అవి నిలబడతాయా?

### నిందారోపణలు కాదు.. నష్ట అవశ్యం...

ఒకవైపు కేంద్రం.. మరోవైపు.. ఏపీ బోర్డు పరిధిని అధికారికంగా కృష్ణా శాయశక్తులా నివారణకు ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగానే ఈ 16న కేంద్ర జలశక్తి శాఖ మరో సమావేశాన్ని నిర్వహించనుంది. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం ప్రాజెక్టుల అప్పగింత కుదరదని అందులో స్పష్టంగా, అధికారికంగా మినిట్స్‌లో నమోదు చేయించుకోవాలి. దానితో పాటు ప్రధానంగా ఆపరేషన్ ప్రోటోకాల్ అనేది తెలంగాణ ఇవ్వబోదని చెప్పాలి. అదేవిధంగా ఎంత కష్టమైనా తిరిగి నాగార్జునసాగర్‌ను తెలంగాణ చేతుల్లోకి తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ చేతిలో శ్రీశైలం ఎలా ఉంటుంది? సాగర్ మా చేతుల్లో ఎందుకు లేదు? అనే వాదనతో కేంద్రం మెడలు వంచాలి. శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్తు కేంద్రాన్ని చేజార్చుకోకుండా కాపాడుకోవాలి. ఎందుకంటే, కుడివైపున పోతిరెడ్డిపాడు, రాయలసీమ ఎత్తిపోతల పథకం, ముచ్చుమర్రి ద్వారా రోజుకు 12-13 టీఎంసీల నీటిని తరలించే అస్త్రశస్త్రాలను ఆంధ్రప్రదేశ్ సిద్ధం చేసుకుంది. ఇటు ఎడమ గట్టున తెలంగాణకు చెందిన కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, ఎస్‌ఎల్‌బీసీ తదితర ప్రాజెక్టుల కోసం రోజుకు రెండున్నర టీఎంసీల కంటే ఎక్కువ నీటిని ఎత్తిపోసే పరిస్థితి లేదు. తెలంగాణకు భౌగోళిక శాపంతో పాటు ఎస్‌ఎల్‌బీసీ వంటి టన్నెల్ నిర్మాణాలకు రాజీవ్ టైగర్ రిజర్వు ఫారెస్టు అవరోధంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌ను నియంత్రించడంతో పాటు కృష్ణాజలాల వినియోగాన్ని మనం పెంచుకోవాలంటే వరద వచ్చినప్పుడు ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా

# అంగన్‌వాడీలపై సామూహిక అత్యచారాం

జయపుర,ఉద్యోగం ఆశ చూపించి 20మంది మహిళలపై ఇద్దరు అధికారులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటన రాజస్థాన్ లోని పాలి జిల్లా సిరోహిలో కేసు నమోదైంది. సిరోహి మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్ మహేంద్ర మేవాడా, మాజీ కమిషనర్ మహేంద్ర చౌదరిపై గ్యాంగ్ రేప్ కేసు ఫిర్యాదు వచ్చింది. రెండు నెలల క్రితం అంగన్ వాడీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ పాలి జిల్లాకు చెందిన మహిళపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు డీవైఎస్పీ పరాస్ చౌదరికి ఫిర్యాదు చేసింది. తనతో పాటు మరో పది 15 మందికి ఓ చోట వసతి ఏర్పాటు చేసి, తినే ఆహారంలో మత్తు పదార్థాలు కలిపి ఇచ్చారని, తర్వాత ఛైర్మన్, కమిషనర్ వారిపై సామూహిక అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. వీడియోలు తీసి ఒక్కొక్కరూ రూ.5లక్షలు ఇవ్వాలని లేదంటే వీడియోలను వైరల్ చేస్తామంటూ ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తు?న్నారని బాధితురాలు చెప్పింది. వారితో అక్రమ సంబంధం పెట్టుకోవాలని బెదిరించారని, ఉద్యోగాల సాకుతో ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు తీసుకున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. సిరోహి మహిళా పోలీస్ స్టేషన్ కు గతంలో కూడా ఇలాంటి కేసు వచ్చింది. కానీ, అది తప్పు అని తేలింది. దీంతో దానిపై కూడా ఇప్పుడు కేస్సు ÷ల్ చేయాలని రాజస్థాన్ హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

# ఎంపీ టికిట్ నిరాకరించిన ఉమ్మారెడ్డి!..

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. అభ్యర్థులను మార్చేస్తూ రిలీజ్ చేస్తున్న లిస్టుల ఎఫెక్ట్ వైసీపీపై గట్టిగానే కనిపిస్తోంది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. మరికొందరు క్యూలో ఉన్నారంటున్నారు. అది చాలదన్నట్లు కొత్తగా ప్రకటిస్తున్న ఇన్‌చార్జుల్లో కొందరు పోటీకి నో చెప్తుండటం. ఆ పార్టీ పెద్దలకు మరింత తలనొప్పిగా మారిందంట. తాజాగా గుంటూరు ఎంపీ స్థానం ఇన్‌చార్జ్‌గా ప్రకటించిన ఉమ్మారెడ్డి వెంకటరమణ ఎంపీగా పోటీకి రెడీగా లేనని చెప్పేశారంట. దాంతో కీలకమైన గుంటూరులో మరో అభ్యర్థిని వెతుక్కోవాల్సి వస్తోంది వైసీపీకి.టార్గెట్ 175 అంటున్న వైసీపీ నేత జగన్ కొన్ని చోట్ల కేండెట్లే కరువవుతున్నట్లు కనిపిస్తోంది .. సహజంగా అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు అభ్యర్థుల కరువు ఉండదు. టికెట్ల కోసం ఆశావహులు క్యూ కడుతుంటారు. అయితే వైసీపీకి కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. అభ్యర్థుల మార్పులు చేర్పులతో విడతల వారీగా జాబితాలు విడుదల చేస్తున్న వైసీపీకి.. షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఒకవైపు పార్టీకి గుడ్ బై చెప్తున్న సిట్టింగుల సంఖ్య పెరుగుతుంటే .. మరోవైపు ఏరి కోరి ఎంపిక చేసిన కొత్త అభ్యర్థులు పోటీకి ససేమిరా అంటుండటం .. పార్టీ పెద్దలకు తలనొప్పిగా మారిందంట.ఇప్పటికే తిరుపతి, మచిలీపట్నం లోక్‌సభ సెగ్మెంట్లకు జగన్ ప్రకటించిన ఇన్చార్జులు చేతులెత్తేశారు. తాజాగా గుంటూరు పార్లమెంట్ సెగ్మెంట్ అభ్యర్థిగా ప్రకటించిన ఉమ్మారెడ్డి వెంకటరమణ కూడా పోటీకి ససేమిరా అంటుండటం జగన్‌కు షాక్ ఇచ్చిందంట. గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీకి ఏ పార్టీలో అయినా విపరీతమైన పోటీ ఉంటుంది. అయితే వైసీపీలో మాత్రం అంత సీన్ కనిపించడం లేదు.కుల సమీకరణలు, ఆర్థిక బలం .. ఇలా అన్ని లెక్కలు వేసుకుని .. గుంటూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి గా మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కుమారుడు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఉమ్మారెడ్డి వెంకట రమణని ఏరికోరి ఎంపిక చేసి మరీ ప్రకటించారు జగన్. ఆ ప్రకటన చేసి వారం దాటిపోయినా సదరు కేండెట్ నియోజకవర్గం వైపు చూడలేదు. దాంతో ఆయన పోటీ చేస్తారా..లేదా తెలియని అయోమయంలో ఉన్నాయి గుంటూరు వైసీపీ శ్రేణులు. అయితే ఉమ్మారెడ్డి వెంకటరమణ మాత్రం పార్లమెంట్‌కి పోటీ చేయలేనని.. ఎమ్మెల్యే టికెట్ కావాలని డిమాండ్ చేస్తున్నారంట. ఆ విషయాన్ని అసెంబ్లీలో సీఎంకే స్వయంగా చెప్పారంట ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు.ఉమ్మడి రాష్ట్రంలో గుంటూరు ఎంపీ స్థానాన్ని రెండు సార్లు గెలుచుకున్న టీడీపీకి .. విభజన తర్వాత ఆ సెగ్మెంట్ కంచుకోట గా మారిపోయింది. 2014, 2019 ఎన్నికల్లో గల్లా జయదేవ్ వరుస విజయాలు సాధించారు. ఇటీవల పలు సర్వేలు కూడా టీడీపీకే అనుకాలంగా నివేదికలిచ్చాయి. దాంతో పోటీ చేసి చేతి చమురు వదిలించుకోవడం ఎందుకని భావిస్తున్నారంట ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ .. రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న వెంకటరమణ తండ్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు చేయించుకున్న సర్వేల్లో కూడా టీడీపీకే ఎడ్జ్ కనిపించిదంట .. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారంటున్నారు సన్నిహితులు.ఇలాంటి పరిస్థితుల్లో అనవసరంగా ఎంపీ బరిలోకి దిగి వందల కోట్లు వదిలించుకుని.. ఆస్తులను హారతి కర్పూరం చేసుకోవడం ఎందుకని.. ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారంట తండ్రీ కొడుకులు. ఇప్పటికే పొన్నూరు ఎమ్మెల్యే గా ఉమ్మారెడ్డి అల్లుడు కిలారి రోశయ్య ఉన్నారు. ఆయనకి టిక్కెట్ ఫైనల్ కాలేదు.. వస్తోందనే నమ్మకం కూడా ఆ ఫ్యామిలీలో లేదంట. అందుకే తమకు గుంటూరు 2 ఇవ్వాలని పెద్ద ఉమ్మారెడ్డి సీఎం ని కోరారంట. మరి చూడాలి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ పొలిటికల్ ఎంట్రీ ఎలా ఉండబోతుందో?

# అసెంబ్లీలో ఉత్తమ్ వర్సెస్ హరీష్ రావు

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫ్రస్టేషన్ తాను అర్థం చేసుకుంటానని, ఉత్తమ్ పుట్టు కాంగ్రెస్ వాది తనకు సిఎం కాలేదని ఉండొచ్చని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కృష్ణా ప్రాజెక్టులు, కెఆర్ఎంబి సంబంధిత అంశాలు ఉత్తమ్-హరీష్ రావు వాదోపవాదనలు చేసుకున్నాయి. సిఫార్సు ఉత్తమ్ రీకౌంటర్ ఇచ్చారు. సిఎం కుర్చీపై మామతో హరీష్ రావుకు పంచాయితీ ఉండొచ్చని చురకలంటించారు. సిఎం కూర్చీపై తమకేమీ వివాదాలు లేవని ఉత్తమ్ అన్నారు.నీటి వాటాల పంపకాలపై కేంద్రానికి 27 లేఖలు రాశామని హరీష్ రావు తెలిపారు. నీటి వాటాల్లో 50:50 కావాలని కేంద్రానికి లేఖ రాశామని, తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని హరీష్ ధ్వజమెత్తారు. ఓడలు బండ్లు అవుతాయి, బండ్లు ఓడలు అవుతాయి, కాంగ్రెస్ పాలకులు అధికారులు, తమపైకి తప్పులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తీర్మానంలోని డిమాండ్లకు తాము మద్దతు తెలుపుతున్నామని, తీర్మానంలో పెట్టినవి తాము గతంలో పెట్టిన డిమాండ్లేనని స్పష్టం చేశారు. జనవరి 17న జరిగిన భేటీలో కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని, ఆ భేటీలో నెలరోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగిస్తామని దుయ్యబట్టారు. తెలంగాణ ఇంజినీర్లు డ్యామ్‌లపైకి వెళ్లాలంటే కెఆర్ఎంబి కావాలని, ప్రాజెక్టుల అప్పగింతపై జనవరి 18 నాటి అన్ని పత్రికల్లో వార్తలు వచ్చాయని, అన్ని పత్రికల్లో వచ్చిన ప్రభుత్వం స్పందించలేదని, జనవరి 17 నాటి భేటీ మినిట్స్ మరునాడే బయటకు వచ్చాయని, మినిట్స్‌లో జనవరి 27న మంత్రి కేంద్రానికి లేఖ రాశారని, మరి మంత్రి పది రోజుల పాటు , ఎందుకు స్పందించలేదని, ఫిబ్రవరి 1 నాటి రెండో మీటింగ్‌లోనూ ప్రాజెక్టులు అప్పగిస్తామన్నారు.

## మాజీ నౌకాధికారులకు విముక్తి

న్యూఢిల్లీ,ఖతార్‌లో గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనిమిది మంది భారత నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసింది. 18 నెలలుగా వీరు అక్కడి జైల్లో ఉన్నారు. వీరికి విధించిన మరణ దండనను ఇప్పటికే న్యాయస్థానం జైలు శిక్షగా మార్చిన విషయం తెలిసిందే. తాజాగా దాని నుంచి కూడా విముక్తి కల్పించిన ఖతార్ భారత్‌కు అప్పగించారు. ఏడుగురు ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు. ఖతార్ నిర్ణయాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. దహ్రా గ్లోబల్ కంపెనీలో పనిచేస్తూ ఖతార్‌లో అరెస్టయిన ఎనిమిది మంది భారతీయ పౌరులను విడుదల చేయడాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. ఏడుగురు ఇప్పటికే స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరి విడుదలకు వీలుగా 'ఎమిర్ ఆఫ్ ది స్టేట్ ఆఫ్ ఖతార్' తీసుకున్న నిర్ణయాన్ని మేము అభినందిస్తున్నాం అని విదేశాంగ శాఖ సోమవారం ప్రకటన విడుదల చేసింది. గూఢచర్యం ఆరోపణల కింద ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ సిబ్బందిని 2022లో ఖతార్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ఠ్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్ర కుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్ గుప్తా, అమిత్ నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ విశాఖ వాసి. అక్కడి ప్రాథమిక కోర్టు రెండు మూడుసార్లు మాత్రమే విచారణ జరిపి మరణ శిక్షను ఖరారు చేసింది. దీన్ని రద్దు చేయించేందుకు భారత ప్రభుత్వం దౌత్యపరంగా తీవ్ర ప్రయత్నాలు చేసింది. దీంతో అప్పీలు చేసుకోవడానికి అక్కడి కోర్టు అనుమతించింది. ఎట్టకేలకు పూర్తి విచారణ జరిపిన న్యాయస్థానం మరణ దండనను జైలు శిక్షగా మారుస్తూ 2023 డిసెంబర్ 28న తీర్పునిచ్చింది. దీన్ని కూడా అప్పీలు చేసుకునేందుకు 60 రోజుల గడువిచ్చింది. దీంతో అందుబాటులో ఉన్న అన్ని న్యాయమార్గాలను వినియోగించుకున్న మన విదేశాంగ శాఖ వారి విడుదలకు విశేష కృషి చేసింది. అవన్నీ ఫలించి ఈరోజు వారు స్వదేశానికి చేరుకోవటంతో భారత్‌కు దౌత్యపరంగా గొప్ప విజయం లభించినట్టయింది.భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు, ప్రత్యేకంగా ప్రధాని మోదీ చొరవ వల్లే తమ విడుదల సాధ్యమైందని దిల్లీకి చేరుకున్న నేవీ మాజీ అధికారులు అన్నారు. సోమవారం తెల్లవారుజామున విమానాశ్రయానికి చేరుకున్న వారు 'భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు. 'ఎట్టకేలకు క్షేమంగా ఇంటికి వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఆయన వ్యక్తిగత జోక్యం లేకుంటే ఇది సాధ్యమయ్యేది కాదు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీకి కూడా నా కృతజ్ఞతలు' అని ఓ అధికారి అన్నారు. 'మోదీ జోక్యం చేసుకొని ఖతార్ ప్రభుత్వంతో ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం వల్లే మేం ఈరోజు మీ ముందున్నాం. ప్రధానికి, ఖతార్ ఎమిరేట్ కృతజ్ఞతలు తెలియజేయడానికి నా దగ్గర మాటల్లేవు. వారిద్దరి మధ్య ఉన్న సత్సంబంధాలే మా విడుదలకు దారితీశాయని దిల్లీకి చేరుకున్న నావికాదళ మరో మాజీ అధికారి అన్నారు. గల్ఫ్ దేశమైన ఖతార్‌లో లక్షల సంఖ్యలో భారతీయులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారు. భారత్ పెద్ద ఎత్తున ఎల్ఎన్‌జీని అక్కడి నుంచే దిగుమతి చేసుకుంటోంది. దోహాకు గణనీయంగా ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఉగ్రవాదానికి ఊతమిస్తోందనే ఆరోపణలపై.. గతంలో సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, ఈజిప్ట్ దేశాలు ఖతార్‌కు దారితీసే జల, వాయు, భూమార్గాలను దిగ్బంధించాయి. ఆ కష్ట సమయంలో కూడా మనదేశం నిర్మాణ సామగ్రి, ఆహార సరఫరాలో దోహాకు లోటు చేయలేదు. ఇరుదేశాల మధ్య రక్షణ సహకార రంగ ఒప్పందాలున్నాయి.

# దక్షిణాదిపై ఆర్థిక వివక్ష?

న్యూఢిల్లీ,దక్షిణ రాష్ట్రాల నిధులు, ఉత్తర రాష్ట్రాల నిధులనే పురస్కరించుకొని దేశంలో వున్నట్లు ఒక ముఖ్యమైన చర్చ మొదలైంది. దక్షిణాది అభివృద్ధి, సంపదలు, పన్నుల వసూళ్ళు ఉత్తరాది కన్నా ఎక్కువ కాగా, వాటిని వెనుకబడిన ఉత్తరాది రాష్ట్రాలకు మళ్ళిస్తున్నారని, కేంద్ర నిధుల కేటాయింపులో దక్షిణాది పట్ల వివక్ష చూపుతున్నారనేది ఈ చర్చలోని ప్రధానాంశం. నిజానికి ఈ ఫిర్యాదు కొంత కాలం నుంచి వున్నా, దీనిని అజెండా చేసుకొంటూ కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరా, కేరళ ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీలో గత కొద్ది రోజుల క్రితం నిరసన కార్యక్రమాలు నిర్వహించడం, తమిళనాడు ప్రభుత్వం అదే విషయమై గొంతెత్తడం, ఆప్ ప్రభుత్వం సంఘీభావం తెలపడం దీన్నంతటినీ ప్రధాని మోడీ పార్లమెంటులో విమర్శించడంతో ఈ అంశానికి సరికొత్త ప్రాధాన్యత ఏర్పడింది. తాము అధికారంలో వున్నప్పుడు బిఆర్ఎస్ ఈ వివక్షను పదే పదే ఎత్తి చూపుతుండటం తెలిసిందే. ఉత్తరాది దక్షిణ కన్నా రాష్ట్రాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం అనేది స్వయంగా కేంద్ర సంస్థలతో పాటు అనేక స్వతంత్ర అధ్యయనాలు ఎప్పటి నుంచో చెప్తున్న విషయం. ఈ ఉత్తర రాష్ట్రాల కన్నా దక్షిణ రాష్ట్రాల పాలనకు కారణాలు సాగడం. శాంతి భద్రతలు మెరుగుగా వుండి అభివృద్ధికి సానుకూల వాతావరణం ఏర్పడటం. సామాజిక సంక్షేమ రంగంలో అవసరమైన చర్యలు. మంచి అభివృద్ధి మూలంగా ఆర్థిక రంగం స్థిరంగా వుండి పన్నుల వసూళ్ళు కోసం పెరుగుతుండటం. విద్య, వైద్య పురోగమనాలు, ప్రాథమిక సౌకర్యాల విస్తరణలు. ప్రజల చైతన్యం మూలంగా జనాభా నియంత్రణలో ఉండటం. ఒక్క మాటలో చెప్పాలంటే ఉత్తరాది పరిస్థితులు మొత్తంగానే ఇందుకు విరుద్ధం. అందువల్లనే ఇంతకుముందు కేంద్ర ప్రణాళికా సంఘం 'బిమారూ' (వ్యాధిగ్రస్థ) రాష్ట్రాలుగా ప్రకటించినవన్నీ ఉత్తరాదివే అయ్యాయి. ఆ పరిస్థితి కొన్ని దశాబ్దాలు గడిచినా మారలేదు.వెనుకబడిన రాష్ట్రాలను ఆదుకోవాలనే పేరుతో కేంద్రం ఈ దశాబ్దాల పొడవునా పెద్ద ఎత్తున అదనపు నిధులు కేటాయిస్తున్నా, దక్షిణాది నుంచి పన్నుల ఆదాయం మళ్ళిస్తున్నా, దక్షిణ రాష్ట్రాలకు కేంద్ర నిధులను అక్కడి అభివృద్ధి నత్తనడకనే సాగుతోంది.ఇందుకు కారణం పైన అనుకొన్నట్లు ఎడతెగని అసమర్థ పాలన. ఒక దేశంలో వెనుకబడిన రాష్ట్రాలను ముందుకు తెచ్చేందుకు అభివృద్ధి చెందిన రాష్ట్రాల నుంచి కొన్ని నిధులను మళ్లించడం అవసరమనే సూత్రీకరణలో యథాతథంగా ఆక్షేపించవలసిందేమీ లేదు. కనుకనే ఈ మళ్ళింపులకు దక్షిణ రాష్ట్రాలు చాలా కాలం మౌనంగా అంగీకారం తెలిపాయి. కానీ, ఈ సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన పాలనతో ముందడుగు వేసేందుకు బదులు ఉత్తరదేశం అదే ఊబిలో కొనసాగుతున్నది. కనీసం కేంద్రమైనా గత కాంగ్రెస్ పాలనలో గాని, తర్వాత బిజెపి హయాంలో గాని పరిస్థితి చక్కదిద్దడంలో విఫలమైంది.అందువల్ల దక్షిణాది రాష్ట్రాలపై భారం ఒక అంతులేని కథగా మారింది. తాము సమర్థంగా పాలించుకొని అభివృద్ధి చెందడానికి "ఈ శిక్షను" ఇంకా ఎంత కాలం అనుభవించాలి? అసలు ఎందుకు అనుభవించాలి? అన్న ప్రశ్నలు దక్షిణాదిన కొంత కాలం క్రితం వరకు మందకొడిగా ఉండి, ఇటీవల ఉచ్ఛ స్వరంలో వినవస్తున్నాయి. గతంలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పలు మార్లు ఈ అంశం లేవనెత్తాయి. నిధుల మళ్ళింపు ఒకటి కాగా, నిధుల కేంద్రంలో కోత రెండవది. ఒక దశలోనైతే తమిళనాడు, దక్షిణ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం ఏర్పాటు చేసి, దక్షిణాది యూనియన్ స్థాపనకు ప్రయత్నించింది. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ అధికారానికి రావడంతో వారు కూడా ఈ వాదనలతో స్వరం కలుపుతున్నారు. తెలంగాణలో కొత్తగా గెలిచిన కాంగ్రెస్ కూడా ముందుకు రాగలదేమో



చూడాలి. ఢిల్లీలో నిరసన కార్యక్రమాల సందర్భంగా సిద్దరామయ్య, విజయన్‌లు మాట్లాడుతూ, తాము ఉత్తర, దక్షిణ దేశాల మధ్య విభేదాలు సృష్టించేందుకు గాని, విభజనకు ప్రయత్నించడం లేదని, తమ పట్ల వివక్ష చూపవద్దని కోరుతున్నామని స్పష్టం చేశారు.అయితే, ముఖ్యమంత్రి స్థాయి వారు తమ రాజధానిలో ఈ మేరకు ప్రకటనలు చేయడానికి, స్వయంగా దేశానికి వెళ్ళి జంతర్మంతర్ వంటి నిరసనల కేంద్రం వద్ద ఆందోళన చేయడానికి గల తేడా ఏమిటో చెప్పనక్కర్లేదు.ఈ విధంగా దీర్ఘకాలంగా నలుగుతున్న ఈ ప్రశ్నకు సహేతుకమైన సమాధానాన్ని కనుగొనడంలో పరిస్థితి సరిదిద్దవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వుంటుంది. కానీ అందుకు బదులు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, తాము ఆర్థిక సంఘం అధికారులను తు.చ తప్పకుండ అమలు చేస్తున్నామని సర్ది చెప్పబోయారు. కానీ వాస్తవం ఏమంటే, ఆర్థిక సంఘంల వెనుక కేంద్ర మంత్రాంగాలు, నిధుల బదిలీ ప్రాతిపదిక నిర్ణయాలు ఉంటాయి. లేనిదే సంపన్న రాష్ట్రాల రాబడులను కొరత రాష్ట్రాలకు దశాబ్దాల తరబడి మళ్ళించడం జరగదు. ఇది చాలదన్నట్లు కేంద్రం బుధవారం నాడు కేరళకు ఆర్థిక క్రమ శిక్షణ లేదని ఆరోపిస్తూ సుప్రీం కోర్టు ముందు ఒక పత్రం దాఖలు చేసి, అసలు ప్రశ్నలను దాటేందుకు ప్రయత్నించింది.అదే రోజున ప్రధాని మోడీ లోక్‌సభలో మరొక చతురమైన వాదన చేశారు. జాతీయ నిధులపై రాష్ట్రాలు రాజకీయం చేస్తున్నాయని అది సరి కాదని అన్నారు. "మా పన్నులు, మా నిధులు అంటున్నారు. అదేమి భాష? దేశమంతా ఒకే శరీరం. ఏ భాగం పని చేయకున్నా అంగ వైకల్యం ఏర్పడుతుంది. హిమాలయాల నీటిని, మరొక రాష్ట్రం బొగ్గును ఇతర రాష్ట్రాలకు ఇవ్వబోమంటే ఏమవుతుంది?" అంటూ ప్రశ్నించారు. ఇది స్థూలంగా వినేందుకు సమంజసంగానే తోస్తుంది. కానీ పైన చర్చించినట్లు ఉత్తరాది రాష్ట్రాలు ఎడతెగని దశాబ్దాల అసమర్థ పాలనకు దక్షిణ రాష్ట్రాలు ఎందుకు మూల్యం చెల్లించాలంటే ప్రశ్నకు ఇది సమాధానమవుతుందా? కనుక, ఈ ప్రాథమిక ప్రశ్నలకు జవాబులను ప్రాథమిక స్థాయిలోనే కొనుగొనవలసి ఉంటుంది. పులి మీద పుత్ర అన్నట్లు ఇటీవల మరొక తీవ్ర సమస్య ముందుకు వచ్చింది. జనాభాను సమర్థంగా నియంత్రిస్తున్నందున దక్షిణాదిన జనాభా ఒక స్థాయికి పరిమితంగా ఉండగా, అటువంటి నియంత్రణ లేక ఉత్తరాది జనాభా పెరుగుతోంది. ఈ స్థితిలో లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన జరిగినపుడు జనాభా ప్రాతిపదికన దక్షిణాది స్థానాలు ఇప్పటికన్నా ఉత్తరాది స్థానాలు పెరుగుతాయి. దక్షిణాది నాయకుల భయాలకు, తీవ్ర వ్యతిరేకతలకు ఇది మరొక ముఖ్య కారణం. ఈ భయాలు తొలగించేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఒక వైపు ఇది, మరొక వైపు ఆర్థికంగా కలిసి సమస్య బాగా జటిలమవుతోంది.

# అమెరికా అగ్రరాజ్య నిర్మాతల్లో ఒకరు

వాషింగ్టన్,భగవంతుడు సృష్టించిన మనుషులందరిలోనూ ఒకే రంగు గల రక్తం ప్రవహిస్తోంది. అయితే కొందరు పుట్టుకతో భాగ్యవంతులు, మరి కొందరు నిరుపేదలు. మనిషికి మనిషి గౌరవం ఇవ్వాల్సివస్తే ఎవరిని గౌరవించాలి. ధనవంతుడినా లేక పేదవాడినా లింకన్ని ప్రశ్నిస్తే.. ఎగాదిగా చూస్తాడు. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఉంటుందంటాడు. ఇదే విషయాన్ని త్రికరణశుద్ధిగా నమ్మినవాడు అబ్రహాం లింకన్! 1861.. అమెరికా గతిని మార్చేసిన సంవత్సరం. మానవతావాది, నిస్వార్థ ప్రజాస్వామ్య నేత అబ్రహాం లింకన్ ఆ దేశ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించారు. ఆయనకు ముందు 15మంది, తర్వాత చాల మంది ఆ పీఠం మీద కూర్చున్నారు. అయితే, ఎవరూ ఆయన స్థాయిని చేరుకోలేకపోయారు. ఇప్పటికీ అమెరికా ప్రజల ఆరాధ్య అధ్యక్షుడు లింకనే అంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆయన అమెరికన్ల మనసులపై ముద్రవేశారు. 1809, ఫిబ్రవరి 12న అమెరికాలోని కెంటకీలో జన్మించాడు లింకన్. తండ్రి వడ్రంగి పనులు చేసేవాడు. చిన్నతనంలోనే విషజ్వరాల కారణంగా తల్లిని పోగొట్టుకున్నాడు. ఆర్థిక కష్టాల కారణంగా తరచూ వలసలు వెళ్లే కుటుంబంలో పెరగడంతో పెద్దగా చదువుకోలేదు. తల్లి మరణం తర్వాత తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. అయితే సవతి తల్లి లింకన్‌పై ఎంతగానో వాత్సల్యం పెంచుకుంది. సొంతబిడ్డలాగా సాకేది. ఆమె పెంపకంలోనే లింకన్ నీతి, నిజాయతీలను ఒంటబట్టించుకున్నాడు. 'మనిషికి బాగా జీవితంలో అన్నిటికన్నా ముఖ్యమైనది ఆత్మగౌరవం' అన్న తన తల్లి మాటలు లింకన్ మనసులో చెరగని ముద్ర వేశాయి. ప్రతి మనిషికి ఆత్మగౌరవం ఉంటుందని మనస్ఫూర్తిగా నమ్మినవాడు లింకన్. అందుకే నలుపు, తెలుపు భేదాలను అంగీకరించలేకపోయాడు. దేశంలో నల్లవారు బానిసత్వంలో మగ్గుతుంటే సుస్థిరత ఎక్కడుంటుందని ప్రశ్నించాడు. – అందుకే.. దేశంలో బానిసత్వం, వర్ణవివక్షను రూపుమాపుతానని ప్రకటించాడు. 'ది డివైడెడ్ స్పీచ్' పేరుతో ఆయన చేసిన ప్రసంగం అమెరికన్ల భవిష్యత్తునే మార్చివేసింది. మనుషులంతా సమానమని, వర్ణభేదం వద్దంటూ లింకన్ ఇచ్చిన పిలుపు చాలామందిని కదిలించింది. లింకన్ అమెరికా అధ్యక్షుడయ్యేలా చేసింది. నల్లవారి అభ్యున్నతి కోసం లింకన్ మరింత ముందుకెళ్లాడు. వీరికి ఓటు హక్కు కల్పిస్తానని ప్రకటించాడు. దీంతో కొందరు శ్వేత జాతీయులు లింకన్పై కుట్రపన్నారు. అంతమొందించేందుకు ప్రయత్నిం చారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన లింకన్ను 1865 ఏప్రిల్ 15న జాన్ విల్కిస్ బూత్ అనే డ్రామా నటుడు తుపాకీతో కాల్చిచంపాడు. అమెరికా అగ్రరాజ్యంగా అవతరించేందుకు పునాదులేసిన లింకన్ మరణంతో ప్రపంచం నివ్వెరపోయింది. ఆ దేశ చరిత్ర నుంచి ఓ దార్శనికుడు కనుమరుగయ్యాడు.


## హుక్కా కేంద్రాలను నిషేధిస్తూ చట్టం..

హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేదించే సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సిగరెట్ పొగ కంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. యువతకు హుక్కా వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం. ఒక సిగరెట్‌తో పోల్చితే, ఒక హుక్కా సెషన్‌లో దాదాపు 125 రెట్లు పొగ, 25 రెట్లు తారు , 2.5 రెట్లు నికోటిన్, 10 రెట్లు కార్బన్ మోనాక్సైడ్ విడుదలవుతుంది. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత దానికి బానిసలవుతారు. ఈ పోకడ ఇటీవల కాలంలో బాగా పెరిగింది. ఈ క్రమంలోనే తెలంగాణలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కార్ హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా బ్యాన్ చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. హుక్కా నిషేధం బిల్లుపై సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు క్లోజ్ అవ్వనున్నాయి. హుక్కా నిషేధం వెంటనే అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఉత్పత్తులను కూడా అమ్మటం, కొనటం నేరంగా పరిగణించబడుతుంది. నాలుగోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక కీలక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది.తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేధించే సవరణ బిల్లును సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదం తెలిపింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హుక్కా సెంటర్లపై నిషేదం అవసరమని అన్నారు. యువత ధూమపానానికి వ్యసనమయ్యే అవకాశం ఉందన్నారు. పొగకంటే హుక్కా మరింత హానికరమని చెప్పారు. అంతకుముందు దివగంత సభ్యులుకు శాసనసభలో సంతాపం తెలిపారు. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలోనే హుక్కా నిషేధంపై నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ప్రకటించలేదు. హుక్కా అనేది సిగరెట్లతో పోల్చితే వెయ్యి రెట్లు హానికరం.. ఒక్కసారి హుక్కాకు అలవాటు అయితే.. యువత బానిసలుగా మారిపోతారు. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలోని యువత, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. హుక్కాను.. హుక్కా సెంటర్లను శాశ్వతంగా నిషేధం విధిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది. హుక్కా నిషేధంపై బిల్లును సభలో ఎలాంటి చర్చ లేకుండానే అన్ని పార్టీలు ఒకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఈ బిల్లు రాకతో.. ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హుక్కా సెంటర్లు మూతపడనున్నాయి. హుక్కా నిషేధం అమల్లోకి వస్తుంది. హుక్కాకు సంబంధించిన ఎలాంటి ఉత్పత్తులను అమ్మటం, కొనటం నేరం.సిగరెట్, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, వినియోగానికి సంబంధించి యాడ్స్.. అంటే ప్రకటనలను కూడా తెలంగాణ రాష్ట్రంలో నిషేధిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లును ప్రవేశపెట్టగా ఎలాంటి చర్చ లేకుండా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించినందుకు తోటి సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. యువత ధూమపానానికి దూరంగా ఉండాలని ఇందుకు దూమపానం, పొగాకు సంబంధించి ఎలాంటి యాడ్స్ ను ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో సోమవారం హుక్కా సెంటర్లపై నిషేదం విధిస్తూ బిల్లును ఆమోదించారు. పొగ కంటే హుక్కా మరింత హానికరమని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

## మారుతున్న రాజకీయ సమీకరణలు?

అమరావతి,ఎన్నికల నగారా ఇంకా మోగలేదు.. కానీ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమీకరణలు మాత్రం వేగంగా మారిపోతున్నాయి. తాజాగా ఢిల్లీ వేదికగా చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే ఈ క్లియర్ కట్‌గా అర్థమవుతోందని రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు. శుక్రవారం (ఫిబ్రవరి 9) ప్రధాని మోదీ 8 మంది ఎంపీలతో కలిసి పార్లమెంట్ క్యాంటీన్‌లో భోజనం చేశారు. వారిలో టీడీపీ ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు. అదికూడా ముందుగా సమాచారం లేకుండా.. అప్పటికప్పుడు ఎనిమిది మంది ఎంపీలకు ప్రధాని కార్యాలయం ఫోన్ చేసి.. ప్రధాని మోదీ మీతో విందు కోసం సిద్దంగా ఉన్నారని చెప్పడంతో.. వారంతా హుటాహుటిన పార్లమెంట్ క్యాంటన్ వైపు పరుగులు తీశారు. ఆ మరునాడే శనివారం (ఫిబ్రవరి 10) న్యూఢిల్లీలో ఓ సదస్సులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఏపీలో పొత్తులు త్వరలోనే కొలిక్కి వస్తాయని.. అయితే ఆ పొత్తులపై ఇప్పుడేమి మాట్లాడలేమని చెప్పారు. అలాగే త్వరలోనే ఎన్డీయేలోకి కొత్త మిత్రులు వస్తున్నారంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే తమ మిత్రులను తామంత తాముగా ఎప్పుడూ బయటకు పంపలేదనీ, ఆయా రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ సమీకరణలు, పరిస్థితులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని బయటకు వెళ్లాలని అమిత్ షా చెప్పారు. అయితే రాష్ట్రీయ లోక్‌దళ్, శిరోమణి అకాలీదళ్ వంటి ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేలో చేరతాయా? అనే ప్రశ్నకు మేము ఫ్యామిలీ ప్లానింగ్ నమ్ముతాం కానీ.. రాజకీయాల్లో మాత్రం కాదని ఆయన తనదైన శైలిలో స్పష్టం చేశారు. ఇక ఇటీవల తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ఏపీలో ఎన్నికల వేళ.. పొత్తులపై ఢిల్లీ వెళ్లి.. కేంద్ర మంత్రి అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చర్చించారు. ఆ వెంటనే.. వైసీపీ అధ్యక్షుడు, సీఎం జగన్.. ఆగమేఘాల మీద ఢిల్లీ వెళ్లి.. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ... ఏపీలో రాజకీయ మార్పులు చేర్పులు జరుగుతుండడం సుస్పష్టమని.. అలాంటి వేళ చంద్రబాబు ఢిల్లీ వెళ్లడం... ఆ వెంటనే సీఎం జగన్ కూడా అదే బాట పట్టడం.. మరోవైపు ఏనిమిది మంది ఎంపీలకు ప్రధాని మోడీ విందు ఇవ్వడం, అందులో శ్రీకాకుళం ఎంపీ కె. రామ్మోహన్ నాయుడు ఉన్నారు.. ఆ మరునాడే కేంద్ర మంత్రి అమిత్ షా.. ఏపీలో పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే.. ఎన్నికల వేళ.. ఏపీలో రాజకీయ సమీకరణలు కీలకంగా మారతాయని.. అలాగే అవి ప్రజలనే కాదు.. విజయాన్ని సైతం ప్రభావితం చేసేందుకు దోహదపడతాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదీకాక తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 42 మంది లోక్ సభ సభ్యులు ఉంటే... వారిలో కె. రామ్మోహన్ నాయుడిని మాత్రమే ప్రధాని మోదీ విందుకు ఆహ్వానించడం పట్ల పొలిటికల్ సర్కిల్‌లో కూడా ఓ విధమైన చర్చకు తెర తీసింది.

# విద్వేష విధ్వంసం...



న్యూఢిల్లీ, కేం ద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని వారి నివాసాల, గృహోపకరణాలు, ప్రార్థనా మందిరాల కూల్చివేతలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఇంతకాలం ప్రతిపక్షాలు, ప్రధానంగా వామపక్షాలు ఆందోళన చెందాయి. కాగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన బుల్డోజర్, జెసిబిలతో నిర్మాణాల కూల్చివేత దురాగతాలపై ఇంటర్నేషనల్ సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం కళ్లకు కట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వ ఆటవిక న్యాయాన్ని తూర్పారబట్టింది. 'బుల్డోజర్ రాజ్'ను తీవ్రంగా నిరాశపరిచింది. తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితులు, న్యాయ నిపుణులు, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోందని, విశ్వగురు అని ప్రచారం లంకించుకున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు?పౌరసత్వ సవరణ చట్టం పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి. వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి 'బుల్డోజర్ బాబా' పేరు సార్ధకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్‌లు వై.పి దారే పట్టాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేతల వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు ఉన్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్బలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ అరాచకాలను 'బుల్డోజర్ న్యాయం' అని సమర్థించుకుంటున్నారు.ఉత్తరాఖండ్‌లో వాల్ద్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. రెండ్రోజుల క్రితం బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టాలనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చిపడేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందని సోమవారం మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి తిరుగులేని ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం రాజ్యాంగ ఆందోళన. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ పెట్టిన గడ్డితోనైనా పాలకులు బుద్ధి తెచ్చుకుంటారా? ప్రజా ప్రతిఘటనోద్యమాలే వారిని దారికి తేవాలి.

## ప్రాథఃస్మరనీయుడు థామస్ అల్వా ఎడిసన్

న్యూఢిల్లీ,ఆధునిక పరిజ్ఞాన ఆసరాతో, విద్యుత్ రంగంలో వచ్చిన అనూహ్యమైన మార్పులతో, మనిషి జీవన విధానం నేడు విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతున్నది. అయితే దాదాపు 150 సంవత్సరాల క్రితం పరిస్థితిని విశ్లేషిస్తే, నాడు మనిషి సూర్యుని వెలుగు మీదనే ఆధారపడి తన జీవితాన్ని కొనసాగించేవాడు. సహజ వనరులతో కొవ్వత్తులు, బుడ్డి దీపాలు ఉన్ననూ అవి కేవలం సంపన్నుల వరప్రసాదాలుగా ఉండేవి. నేటి ఆధునిక జీవన విధానంలో సామాన్యునికి కూడా విశేష భోగ వసతులు అందుబాటులో ఉన్నాయి. అందుకు కారణం తమ మెదడులోని ఆలోచనలకు పదును పెట్టి సరికొత్త విధానాలను, సాంకేతిక వసతులను, పరికరాలను కనుగొన్న ఎందరో శాస్త్రవేత్తలు. ఆ కోవలోనే పయనిస్తూ తన పరిశోధనల ద్వారా విద్యుత్ రంగంలో

# బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

కరీంనగర్,తమకు ఎవరితోనూ పొత్తులు ఉండవని పొత్తులపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన అన్నారు. బిఆర్ఎస్టఓ పొత్తులతో కలసి వెళతారన్న ప్రచారం జోరుగా సాగుతున్న వేళ ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ సింగిల్‌గానే పోటీ చేస్తుందని.. బీజేపీతో పొత్తు ఉంటుందని బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే మూర్ఖత్వపు పార్టీ తమది కాదన్నారు. ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పుకునే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణలో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికలు రాగానే ప్రజలను మభ్యపెడుతున్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్‌ది మూడో స్థానమేనని, మూడో స్థానానికి వెళ్లే పార్టీతో పది స్థానాలు గెలిచే బీజేపీ పొత్తు పెట్టుకుంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త డ్రామాలు ఆడుతున్నాయని బండి సంజయ్ అన్నారు. ఇదిలావుంటే రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో శ్రీ మార్కండేయ స్వామి వారి ఆలయం పవర్ ఫుల్ గా మారనుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. అయోధ్య శ్రీ రామ మందిరానికి ఎంతో మంది భక్తులు సహాయ సహకారాలు అందించారు..

## కృష్ణాపై విజయం సాధించాం

హైదరాబాద్, కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న వేళ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన 'ఛలో నల్గొండ ఎఫెక్ట్!' కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి

# భీమవరం బరిలో పవన్ రీఎంట్రీ ...



భీమవరం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో భీమవరం, గాజువాకలలో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లకు ఈసారి అవకాశం లేకుండా పక్క వ్యూహంతో జనసేనని ఉన్నారనేది ఆ పార్టీ నాయకుల ప్రణాళికలు చూస్తే తెలుస్తుంది. గతంలోలా రెండు చోట్ల పోటీ చేయకుండా కేవలం భీమవరం నుంచే పకడ్బందీ వ్యూహంతో ఎన్నికల బరిలోకి దిగేందుకు రంగం సిద్ధం చేశారనేది జనసేన వర్గాలను అందుతున్న సమాచారం. భీమవరం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటికి సిద్ధకావడంతో జనసేన వర్గంలో జోష్ కనిపిస్తోంది. పవన్ పోటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు.

జనసైనికుల తహతహ..

పవన్ కళ్యాణ్ సొంత జిల్లా పశ్చిమగోదావరిలో జనసేన, టీడీపీ కూటమి బలంగా కనిపిస్తోంది. ఈ కూటమి బలాన్ని జనసేన బలోపేతానికి, జనసేనాని గెలుపుకి ఉపయోగించుకోవాలని జనసైనికులు తహతహలాడుతున్నారు.పవన్ కళ్యాణ్ తిరిగి భీమవరం నుంచి పోటీ కి సిద్ధమైనట్లు వస్తున్న సమాచారంతో తెలుగు రాష్ట్రాల్లో భీమవరం పై ఆసక్తికర చర్చలు సాగుతున్నాయి. చర్చలతో పాటు జనసేన సేనాని గెలుపు పై జోరుగా పందాలు కాస్తున్నారు.

త్రిముఖ పోరులో..

గత ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీల త్రిముఖ పోరులో జనసేనాని పై వైసీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ సుమారు నాలుగు శాతం ఓట్లతో విజయం సాధించారు. నేడు జనసేన, టీడీపీ పార్టీలు పొత్తులో భాగంగా ఒకటవ్వడంతో గతంలో టీడీపీకి పడిన ఓట్లు జనసేనకు బదిలీ అవుతాయనే ధీమాతో జనసేన నాయకులు ఉన్నారు. ఈసారి ఎలాగైనా భీమవరం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనే సంకల్పంతో జనసేన ఇక్కడ పనిచేస్తున్నాయి. ఇంకా ఎన్నికలకు సుమారు రెండు నెలలు మాత్రమే సమయం ఉండడంతో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే భీమవరం ఎన్నికలలో అధికార వైసీపీ నుంచి తిరిగి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. పవన్ కళ్యాణ్ భీమవరం నుంచే పోటీ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడమే మిగిలి ఉందని జన సైనికులు చెబుతున్నారు.

బలంగా భీమవరం సెంటిమెంట్..

భీమవరంలో ఏ పార్టీ విజయం సాధిస్తుందో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనేది ఇక్కడ నానుడి. ఇందుకు గత ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు, రాష్ట్రంలో అధికారం చేపట్టిన పార్టీలనే ఉదాహరణగా చెబుతూ ఉంటారు. ఇక్కడ నుంచి గెలుపొందిన అభ్యర్థులు ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పారు. ఒకప్పుడు క్షత్రియలకు కంచుకోటగా ఉన్న భీమవరం నియోజవర్గం నేడు కాపు సామాజి వర్గానికి కంచుకోటగా మారింది.

జనసేన జోరు..

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోసం జనసేన నాయకులు భీమవరం నియోజకవర్గంలో జోరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒకవైపు పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూనే మరోవైపు తమ కూటమిలో భాగస్వామ్యటీడీపీ తో కలిసి ఇంటింటికి కార్యక్రమాలను జనంలోకి జనసేన ను తీసుకు వెళ్తున్నారు. సుమారు నెలరోజులుగా జనంలోకి జనసేన కార్యక్రమాన్ని భీమవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు (చినబాబు) మార్గ నిర్దేశంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమల్ల చంద్రశేఖర్, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జనసేన కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. జనసేన నాయకులు ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ జనసేన, టీడీపీ కూటమికి ఈసారి మద్దతు తెలపాలని కోరుతున్నారు. పనిలో పనిగా వైసిపి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు ఎక్కువ పెడుతున్నారు.

భీమవరానికి 14న పవన్ రాక

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల పర్యటన ఈనెల 14న భీమవరం నుంచే ప్రారంభించనున్నారు. మూడు రోజులపాటు ఈ పర్యటన సాగనుంది. 14న తొలి రోజు భీమవరంలో పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించే సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడతారు. అనంతరం పాలకొల్లులో నిర్వహించే సమావేశంలో ఆయన పాల్గొంటారు. పశ్చిమ సమావేశాల అనంతరం అమలాపురం, కాకినాడ, రాజమండ్రిలలో జరిగే సమావేశాల్లో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు. పవన్ భీమవరం పర్యటనలో తెలుగుదేశం ముఖ్య నాయకులతో కూడా ప్రత్యేకంగా చర్చించనున్నట్లు సమాచారం. టీడీపీ జనసేన శ్రేణుల ఐక్యంగా ముందుకు సాగటం, భవిష్యత్తు లక్ష్యాలపై ఈ భేటీలో ప్రస్తావించనున్నారు. భీమవరం నుంచే తన పోటీ ఖరారు చేస్తున్నట్లు పవన్ ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

# రాజ్యసభకు సోనియా?.. ఖమ్మం బరిలో నిలిచేదెవరో?

హైదరాబాద్,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత తొలి సారిగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రేవంత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. తొలి రోజు నుంచి ప్రజాసం క్షేమమే ధ్యేయంగా రేవంత్ పాలనపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రేవంత్ సర్కార్ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. బడ్జెట్ లోనూ ఆరు గ్యారెంటీల అమలుకు పెద్ద పీట వేసింది. సముచిత కేటాయింపులు జరిపింది. గత ప్రభుత్వం తరహాలో కాకుండా నిజమైన అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందించడంపై రేవంత్ సర్కార్ దృష్టిపెట్టింది. ఫలితంగా సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన రెండు నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజా ఆదరణ పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల సంఘం బీఆర్ ఎస్ విజయాన్ని కాంక్షించినవారు సైతం ప్రస్తుతం కాంగ్రెస్ వైపు మళ్లుతున్నారు. దీంతో మరో రెండు నెలల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. తెలంగాణాలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. మరో రెండు నెలల్లో జరగనున్న ఈ ఎన్నికల్లో 12 నుంచి 15 స్థానాల్లో విజయం సాధించడంపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. దీనికి తోడు అన్ని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసే వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రజాదరణ పెరగడంతో గెలుపు తేలిక అవుతుందనే బరిలో నిలిచేందుకు పోటీ పడుతున్నారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా పోటీ చేసేందుకు గాంధీ ఆసక్తి ఉన్నవారు భవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ అధికంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించింది. మొత్తం 10 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను తొమ్మిది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. వీరిలో ఖమ్మం నియోజకవర్గం నుంచి తుమ్మల, పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మధిర నుంచి భట్టి విక్రమార్క ఉన్నారు. వీరు ముగ్గురు ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో ఉన్నారు. భట్టి డిప్యూటీ సీఎంగా ఉండగా, తుమ్మల, పొంగులేటి మంత్రులుగా ఉన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచేందుకు భట్టి విక్రమార్క సతీమణి నందినితో పాటు పొంగులేటి శ్రీనివాస్ సోదరుడు, తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, రేణుకా చౌదరి, వంకాయప్రలపాటి రాజేంద్ర. హనుమంతరావులు ఉన్నారు. వీరంతా టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. అయితే, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి సోనియాగాంధీ ఈ దఫా బరిలోకి దిగుతారని ప్రచారం



జరిగింది. ఒక వేళ సోనియా కాకుంటే ప్రియాంక గాంధీ ఖమ్మం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. దీనికితోడు సోనియా ఖమ్మం పార్లమెంట్ నుంచి పోటీచేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి విజ్ఞప్తి చేశారు. ఆమె కూడా అందుకు అంగీకరించారనీ, ఖమ్మం నుంచి సోనియానే పోటీ చేస్తారని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే ఇప్పుడు సోనియా ఖమ్మం నుంచి పోటీ చేయడం లేదని తేలిపోయింది. వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల'ని సోనియా నిర్ణయించారు. రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లనున్నారు. సోనియా గాంధీ రాజ్యసభకు వెళ్లడం ఖరారు కావడంతో ప్రియాంక గాంధీ ఖమ్మం నుంచి లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగుతారని భావించారు. కానీ, ప్రియాంక గాంధీ సోనియా నియోజకవర్గం అయిన రాయ్ బరేలి నుంచి పోటీ చేయనున్నారు. సోనియా, ప్రియాంక ఇద్దరూ ఖమ్మం నుంచి పోటీ చేయడం లేదనిపోవడంతో ఖమ్మం నుంచి ఎవరికి అవకాశం దక్కుతుందోనన్న అంశం ఆసక్తికరంగా మారింది. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో రేణుకా చౌదరి పోటీ చేశారు. బీఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర్రావు చేతిలో ఓటమి పాలయ్యారు. మరోసారి రేణుకా చౌదరి పోటీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. భట్టి సతీమణి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు, వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ పేర్లు కూడా ఖమ్మం రేసులో గట్టిగా వినిపిస్తున్నాయి. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని చెప్పొచ్చు. ఈదఫా ఎన్నికల్లో ఎవరు బరిలో నిలిచినా కాంగ్రెస్ విజయం ఖాయమన్నవాదన రాజకీయ వర్గాల్లో ఉంది.

# కాంగ్రెస్‌లో చేరాలన్న ఆకాంక్షపై ప్రతికూలత

జనగామ,తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటకొండ రాజయ్య రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఆయనను గత పాపాలు వెన్నాడుతున్నాయి. కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా లబ్దిపొందాలనుకున్న ఆయనకు సొంత నియోజకవర్గంలో గతంలో మహిళలను వేధించిన వ్యవహారం వెన్నాడుతోంది. ఆయనను కాంగ్రెస్‌లోకి రానీయవద్దని మహిళలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో రాజకీయంగా ఇక ఆయన చాప్లర్ క్లోజ్ అయినట్లేనని అంటున్నారు. దీంతో రాజయ్య పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. అటు కాంగ్రెస్‌లోకి వెళ్లలేక, బిఆర్ఎస్‌లో కొనసాగలేక ఇక నామమాత్రంగా ఉండే పరిస్థితులు దాపురించాయి. ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన రాజయ్య.. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ లో రాజయ్య చేరికకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. గత ఏడాది డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజయ్యకు గులాబీ పార్టీ టికెట్ ఇవ్వకుండా కేటాయించారు. టికెట్‌కు బదులు రాష్ట్ర రైతుబంధు చైర్మన్ పదవి ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి కావడంతో రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారం కోల్పోవాల్సి వచ్చింది. టికెట్ రాకపోవడంతో తాటికొండ రాజయ్య వరంగల్ ఎంపీ కోసం ప్రయత్నాలు చేశారు. ఎంపీ టిక్కెట్ రాదని తెలుసుకున్న రాజయ్య బీఆర్ఎస్ పార్టీ, పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ లపై ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా రోజు ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని చెబుతానని రాజయ్య మీడియాతో చెప్పారు. ఇంతలో సీన్ రివర్స్ అయ్యింది. ఽరాజయ్యను కాంగ్రెస్ పార్టీలో తీసుకోవద్దని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని ఆయా మండల పార్టీ అధ్యక్షులు అధిష్టానానికి విన్నవించుకున్నారు. అంతటితో ఆగకుండా రెండురోజుల క్రితం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హైదరాబా ద్ లోని కాంగ్రెస్ భవన్ ఎదుట ఆందోళన చేశారు. కామాంధుడైన రాజయ్యను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి తీసుకురావద్దని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో రాజయ్య మంతనాలు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి ఒకే చెప్పారు. అయితే నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేకత ఎదురవడంతో పాటు వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు



రాజయ్య పై విముక్త వ్యక్తం చేస్తున్నారు. అయినా రాజయ్య తన ప్రయత్నాలను ఢిల్లీ కేంద్రంగా కొనసాగించిన ఢిల్లీ పెద్దలు మొహం చాటేసినట్లు సమాచారం. దీంతో రాజయ్య రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నుంచి తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఉద్యమం ఎగిసి పడుతుండడంతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేకపోవడంతో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తాటికొండ రాజయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ లో చేరారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల తో పాటు 2014, 2018 ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నుండి గెలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో రాజయ్య తొలి ఉపముఖ్య మంత్రి పదవి వరించింది. అయితే కొద్ది రోజులకే వివిధ ఆరోపణలు ఎత్తడంతో పార్టీ అధినేత కేసీఆర్ రాజయ్య పదవికి రాజీనామా చేయించారు. దీంతో రాజయ్య ఎమ్మెల్యేకే పరిమితమయ్యారు. రాజయ్య పై సొంత పార్టీకి చెందిన మహిళ లైంగిక ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి వరంగ్ల లోక్‌సభకు పోటీచేయాలనుకున్నా పరిస్థితి ప్రతికూలంగా మారింది.

# ఉరుముతున్నఉత్తరాంధ్ర! క్యూ కడుతున్న లీడర్లు



అమరావతి, ఉత్తరాంధ్ర జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణంలో రాజకీయ పోరుకు ప్రధాన పార్టీలు సిద్ధపడుతున్నాయి. ఉత్తరాంధ్ర మాదంటే మాది అని లీడర్లు గోలగోల చేస్తున్నారు. అధికార వైసీపీ పూర్తిగా ఉత్తరాంధ్రనే నమ్ముకోగా. సీఎం జగన్ గత నెల చివరిలోనే విశాఖజిల్లా బీమిలిలో యుద్ధానికి సిద్ధం అంటూ తొలిసారి శంఖారావం పూరించారు. ఇక టీడీపీ అధినేత చంద్రబాబు రా కదలిరా అంటూ ఇటీవల ఉత్తరాంధ్ర జిల్లాలో గొంతెత్తారు. జనసేన కూడా ఇటువైపే చూస్తోంది. జనసేన కీలక నేత నాగబాబు నాలుగైదు రోజులుగా విశాఖ జిల్లాలో పర్యటించి పార్టీ సమీక్షలు నిర్వహించారు. సభలు సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల కూడా ఇచ్ఛాపురం నుంచే తన రాజకీయ ప్రయాణాన్ని మొదలెట్టారు. ఆమె తొలి విడతలో మూడు ఉమ్మడి జిల్లాల్లో తిరిగి కాంగ్రెస్‌లో కదలిక తీసుకువచ్చారు. ఇక.. తాజాగా మరోసారి ఏజెన్సీ జిల్లా పాడేరు, నర్సీపట్నంలో పర్యటించారు. రచ్చబండ కార్యక్రమాలని చేపట్టారు. ఇప్పుడు టీడీపీ నేత లోకేష్ వంతు వచ్చింది. శంఖారావం పేరుతో ఇచ్ఛాపురం నుంచి సభలను నిర్వహిస్తున్నారు. ఆయన ఉత్తరాంధ్రలోని మొత్తం ఉమ్మడి మూడు జిల్లాల్లో పదుల సంఖ్యలో సభలు నిర్వహించేందుకు ప్లాన్ చేశారు.

పార్టీలన్నీ నమో నమః

ఇంతకీ ప్రధాన రాజకీయ పార్టీల రథులు, అతిరథులు, మహారథులంతా ఉత్తరాంధ్ర దిక్కులో ఉరుకులు పరుగులకు కారణమేంటీ? ఎందుకంటే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో మొత్తం 34 అసెంబ్లీ స్థానాలున్నాయి. అంటే.. ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో ఇవి అయిదో వంతు అన్న మాట. శాసనసభ సీట్ల సంఖ్యలో 20 శాతం స్థానాలు ఉత్తరాంధ్రాలోనే ఉన్నాయి. అధికారానికి మేజిక్ ఫిగర్ 88 సీట్లు కాగా ఇందులో 40 శాతం స్థానాలు ఇక్కడ ఉన్నాయి. అందుకే ఉత్తరాంధ్రా సీట్లల్లో అన్ని రాజకీయ పార్టీలకూ ఆధిపత్యం కావాలి. పైగా ఇక్కడ జనాలు ఎపుడూ వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఏకపక్షంగా తీర్పు ఇస్తారు.

అప్పట్లో బాబువైపు.. తర్వాత జగన్‌వైపు..

2004 నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. రెండు సార్లు కాంగ్రెస్ కి మెజారిటీ సీట్లు కట్టబెట్టి ఉమ్మడి ఏపీలో అధికారం కట్టబెట్టారు. ఇక 2014లో టీడీపీ కూటమికి 25 కట్టబెట్టి చంద్రబాబుని ఉత్తరాంధ్ర ప్రజలు సీఎం యోగ్యత కల్పించారు. 2019 నాటికి వస్తే వైసీపీకి 34 సీట్లలో ఏకంగా 28 సీట్లు ఇవ్వగా.. జగన్ కి 151 సీట్లతో అధికారం దక్కింది. ఇపుడు ప్రధాన పార్టీల కన్ను ఉత్తరాంధ్రా మీద పడింది. మరోసారి ఏకపక్ష విజయం అందుకోవాలని వైసీపీ ఆరాటపడుతోంది. టీడీపీ కంచుకోటలను బద్ధలుకొట్టేశామని ఇక తమదే విజయం అని వైసీపీ అంచనా వేసుకుంటోంది.

జనసేన రాకతో మారనున్న అంచనాలు..

జనసేన జత కలవటంతో ఈసారి టీడీపీ జాతకం మారుతుందని మిత్రపక్షాల అంచనా. 2014 ఎన్నికల తరహాలో అత్యధిక సీట్లలో కూటమి గెలిచి ప్రభుత్వం ఏర్పాటులో ఉత్తరాంధ్ర తమకు సహకరిస్తుందని టీడీపీ ఆశిస్తోంది.అందుకే నారా లోకేష్ శంఖారావం సభలో ఉత్తరాంధ్రా జిల్లాలు టీడీపీకి కంచుకోటలు అని గట్టిగా చెప్పారు. ఉత్తరాంధ్రా జిల్లాలలో వైసీపీకి ఒక్క సీటు కూడా రానీయకుండా టీడీపీ జనసేన కూటమి కలసి పనిచేయాలనిజనసేన నాయకుడు నాగబాబుకోరారు. మొత్తం మీద చూసుకుంటే కనుక ఉత్తరాంధ్రాలో ప్రధాన పార్టీలు బస్తీ మే సవాల్ అని దూసుకు వస్తుంటే.. . జనం తీర్పు ఎలా ఉంటుందనేది ఆసక్తికర అంశం.

# అందుకే షర్మిల ను రంగంలోకి దించారు రోజా




అమరావతిః షర్మిలపై రోజా ఫైర్ అయ్యారు. షర్మిల మాట్లాడే ప్రతి మాట చంద్రబాబు స్క్రిప్ట్ ఏనని చురకలు అంటించారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పెట్టి కాంగ్రెస్ లో విలీనం చేసి ఇప్పుడు ఏపీలో టైం పాస్ రాజకీయాలు చేయడానికి వచ్చిందని. వైఎస్ఆర్ పంచెలు ఊడదీసి కొడతా అన్న పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లి పెళ్లికి ఆహ్వానం ఇచ్చిందని ఆగ్రహించారు.

టిడిపి కోవర్ట్ అన్న రేవంత్ రెడ్డి తో ఏ మొహం పెట్టుకొని పొత్తు పెట్టుకుందని. వినే వాడు వెర్రి వాడు అయితే చెప్పే వాడు షర్మిల అన్నట్లు మారింది షర్మిల పరిస్థితి అని.. షర్మిలకు అసలు గుర్తింపు ఉందా? ఒక్క రాజశేఖర్ రెడ్డి బిడ్డ అనే గుర్తిం పు తప్పింది. ప్రతి పక్షాలు దుమ్మెత్తి పోయడంపై విమర్శలు చేయడం తప్ప ఇంకేం చేస్తున్నాం కులం, మతం, ప్రాంతం అనే తేడా చూడకుండా అభివృద్ధి చేస్తున్నాం.చంద్రబాబు లాంటి డర్టీ పొలిటీషియన్స్ వల్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి నోచుకో. రాజకీయ లబ్ది కోసం గతంలో కాంగ్రెస్ తో, ఇప్పుడు బిజెపి, జనసేన తో చంద్రబాబు పొత్తు పెట్టుకుంటున్నాడని ఆగ్రహించారు. బాబు, లోకేష్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పవన్ కళ్యాణ్ మాటలు విని విని బోర్ కొట్టడంతో షర్మిల ను రంగంలోకి దించారని ఎద్దేవా చేశారు.

# ఈనెల16నుంచి యాదాద్రిలో రథసప్తమి వేడుకలు...

## స్వర్ణరథంపై ఊరేగనున్న స్వామి

యాదాద్రి:ఈనెల 16నుంచి రథసప్తమి సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వేడుకలను ఘనంగా నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మాఘమాసంలోని శుక్ల పక్షంలోని ఏడవ రోజు సప్తమి తిథిని రథ సప్తమిగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం రథసప్తమి ఫిబ్రవరి 16వ తేదీన వస్తుంది. రథసప్తమి పర్వదినాన శ్రీమహావిష్ణువుకు సంబంధించిన ప్రసిద్ధ ఆలయాలలో ఘనంగా వేడుకలు జరగనున్నాయి.రథ సప్తమి నాడు స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నారు. రథ సప్తమి సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని, అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకృతులను చేసి సూర్యప్రభ వాహనంపై ప్రత్యేక అలంకరణ చేసి, ఉదయం 6:40 నిమిషాలకు స్వామివారి ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగింపు చేయనున్నారు.ఆపై చతుర్వేద పారాయణం నిర్వహించనున్నారు. అంతేకాదు



రథసప్తమి విశిష్టత భక్తులందరికీ విశదీకరించి చెప్పనున్నారు. అదే రోజు రాత్రి ఏడు గంటలకు శ్రీ నరసింహ స్వామి వారిని, అమ్మవారి సమేతంగా స్వర్ణ రథంపై ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగింపు నిర్వహించనున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com